# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
29-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 127

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మళ్లీ డి లిమిటేషన్!

### పార్లమెంట్ ముంగిటకు బిల్లు

**తెలంగాణలో పెరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు**

**అధికారాన్ని నిర్దేశించనున్న గ్రేటర్ బెల్ట్**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పెంపు ఖాయమా? పార్లమెంట్ ముంగిటకు డి లిమిటేషన్ బిల్లు మరోసారి రానుందా? అదే జరిగితే తెలంగాణలో భారీగా అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు పెరుగుతాయా? ముఖ్యంగా గ్రేటర్ పరిధి పెరగనుందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో దీని పైనే చర్చ నడుస్తోంది.



- మిగతా 2వ పేజీలో

## టిడిపిలో చల్లారని ప్రకంపనలు!

**బోండా ఉమామహేశ్వరరావు హాట్ కామెంట్స్ తో మారిన సీన్**

**త్రీ మెన్ కమిటీ నియామకం**


**తప్పు చేయలేదు అంటున్న విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే**

**క్రైమ్ మిర్రర్, విజయవాడ:** ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు కామెంట్స్ కలకలం రేపుతున్నాయి. ఇటీవల ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభకు హాజరైన బోండా ఉమామహేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ముద్రగడ పద్మనాభంను తక్కువగా

- మిగతా 3వ పేజీలో



## ల్యాండ్ మాఫియా ఖుషీ!




**హైడ్రా రంగనాథ్ పై వేటుతో ఆనందం**

**వదులుకునేందుకు ఇష్టపడని రేవంత్ సర్కార్**

**న్యాయ పోరాటం వైపు మొగ్గు**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. హైడ్రా కమిషనర్ రంగనాథన్ ను తొలగించాలని ఆదేశించింది. అంతటా ఇది సంచలనంగా మారింది. కానీ ఓ వర్గం మాత్రం ఎక్కువగా సంతోష్ పడుతోంది. బడా ల్యాండ్ మాఫియా, రియల్ ఎస్టేట్ ఆక్రమణదారులు తెగ సంతోష పడుతున్నారు.

- మిగతా 2వ పేజీలో



## ఏపీపై కాంగ్రెస్ ఫోకస్!



**పిసిసి చీఫ్ పదవి నుంచి షర్మిల తొలగింపు**

**ఆ ఇద్దరు కేంద్ర మాజీ మంత్రుల్లో ఒకరికి ఛాన్స్**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ కాంగ్రెస్ పగ్గాలు కొత్త నేతకు అందించేందుకు హై కమాండ్ సిద్ధపడినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- మిగతా 3వ పేజీలో

## అధికారుల నియామకం.. మా ఇష్టమే

**మాజీ సీఎస్ సోమేశ్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు**

**అధికారుల మార్పు నిబంధనపై అప్పుడెందుకు మాట్లాడలేదు?**



**హైడ్రా.. మేం తెచ్చిన విప్లవాత్మక సంస్కరణ**

**హైడ్రాపై కబ్జాదారులే కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారు**

**భవిష్యత్తులోనూ హైడ్రా పనులను కొనసాగిస్తాం**

**ఇకపై ఏటా ఫీజులు ముందుగానే చెల్లిస్తాం**

**బీఆర్ఎస్ పెట్టిన బకాయిలే భారంగా మారాయి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను ఆ పదవి నుంచి తొలగించాలన్న హైకోర్టు ఆదేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. ఏ అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వానికి ఉన్న సంపూర్ణ విచక్షణాధికారమని అన్నారు. ఆ హక్కును ఎవరూ బలవంతంగా గుంజుకోలేరని వ్యాఖ్యానించారు. 'కోర్టు ధిక్కరణ కింద అధికారులను మార్చాలనే నిబంధన ఉంటే.. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశకుమార్ మీద గతంలో 400 ధిక్కరణ కేసులున్నాయని, అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆనాడు నోరు మెదపని వారు, ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తమ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణ 'హైడ్రా' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో మంగళవారం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానాలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

2లో

## అంతా నేరచరితులే!



**ఢిల్లీ నిరసనలపై షాకింగ్ రిపోర్ట్**

**ఏకంగా 2873 మందిది నేర చరిత్ర**

**గుర్తించిన పోలీసులు**

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** జాతీయస్థాయిలో జనతా కాక్రోచ్ ఉద్యమం సక్సెస్ అయ్యింది. విద్యార్థులతో పాటు నిరుద్యోగుల ఆందోళనకు

- మిగతా 3వ పేజీలో

## రెండున్నర లక్షల కొత్త పింఛన్లు!

**చేయూత పెన్షన్ల కింద అందించేందుకు నిర్ణయం**

**ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రాధాన్యం**

**ఆగస్టు 15 నుంచి అందించేందుకు కసరత్తు ప్రారంభం**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో పెన్షన్లు కోసం ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్. త్వరలోనే కొత్త పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఆగస్టు 15 నుంచి రెండున్నర లక్షల కొత్త చేయూత పింఛన్ల పంపిణీని ప్రారంభించనున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. ప్రథమ ప్రాధాన్యతగా ఒంటరి మహిళలు, వితంతువులకు ఈ పింఛన్లు ఇస్తామని చెప్పారు.

2లో



## 'ఆర్ఆర్ఆర్' కు భారీ పరిహారం!

**హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు నిర్వాసితులకు ఉపశమనం**

**భారీ స్థాయిలో పెరిగిన పరిహారం.**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.



2లో



## ఏపీలో స్థానిక సమరం!

**45 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం**

**సెప్టెంబర్ మొదటి వారంలో మున్సిపల్ ఎన్నికలు.. రెండో వారంలో ప్రాదేశికాలకు**

**అక్టోబర్ మొదటి వారంలో పంచాయితీలకు**

# ల్యాండ్ మాఫియా ఖుషీ!

(మొదటి పేజీ తరువాయి)

అయితే అంత ఈజీగా రంగనాథ్ ను వదులుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టపడరు. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాల్ చేస్తూ డివిజనల్ బెంచ్ కు వెళ్లే అవకాశం ఉంది. అవసరం అనుకుంటే అత్యున్నత న్యాయస్థానం వరకు ఆశ్రయించే ఛాన్స్ కనిపిస్తోంది.

**హైడ్రా చర్యలతో ప్రకంపనలు..**

హైడ్రా రంగంలోకి దిగడం మూలంగా చాలామంది ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ప్రముఖుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులకు విముక్తి కూడా లభించింది. ఈ క్రమంలో హైడ్రా వ్యవస్థ వారికి వ్యతిరేకంగా కనిపించింది. అన్నింటికీ మించి కమిషనర్ రంగనాథ్ కంటగింపుగా మారారు. హైడ్రా ఏర్పాటు తర్వాత చెరువులు, కుంటలు, బఫర్ జోన్లను మింగేసే కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అక్రమ నిర్మాణాలు ఎంతటి బడాబాబులువైన హైడ్రా కూల్చివేతలకు వెనకడుగు వేయలేదు. ఎన్ని రకాల ఒత్తిళ్లు వచ్చిన రంగనాథ్ పట్టించుకోలేదు. ఇప్పుడు రంగనాథ్ ను తప్పిస్తే ఆ దూకుడు ఉండదు అనేది ఆక్రమణదారుల ఆనందం.

**తప్పులను సరిదిద్దుకుంటూ..**



హైడ్రా చర్యల్లో కొన్ని రకాల తప్పిదాలు జరిగి ఉండవచ్చు. దానిపై విమర్శలు కూడా వచ్చాయి. అయితే అవసరమైన సమయాల్లో తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగింది హైడ్రా. హైదరాబాద్ నగర పర్యావరణ పరిరక్షణకు, వరద ముంపు నివారణకు ఆ సమస్త నిర్విరామంగా శ్రమిస్తోంది. వర్షాలు పడే సమయంలో క్షేత్రస్థాయిలోకి దిగి తక్షణ సహాయక చర్యలు కూడా చేపట్టింది. అందుకే హైడ్రా అంటే ప్రజల్లో ఒక రకమైన విశ్వాసం కూడా ఏర్పడింది. హైడ్రా ఉంటేనే మన చెరువులు, భవిష్యత్తు సురక్షితం అనే అభిప్రాయం సామాన్య ప్రజల్లోకి వెళ్ళింది. ఈ పరిస్థితుల్లోనే రేవంత్ సర్కార్ రంగనాథ్ కు పూర్తిగా అండగా నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజాధరణ పొందిన ఒక వ్యవస్థను, దానికి నాయకత్వం వహిస్తున్న అధికారిని పక్కన పెడితే.. అది ప్రభుత్వ ఇమేజ్ కె తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అందుకే రంగనాథ్ విషయంలో న్యాయ పోరాటానికి రేవంత్ సర్కార్ మొగ్గు చూపుతోంది. మరి కోర్టులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

# 'ఆర్ఆర్ఆర్' కు భారీ పరిహారం!

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రం సాయంతో నిర్మిస్తున్న హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. నిర్వాసితులుగా మారుతున్న రైతులతో కీలక చర్చలు జరుపుతోంది. వారి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటూ.. సవరించిన రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా మరింత మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా యాదాద్రి జిల్లాలో భూసేకరణ వేగం పుంజుకోగా.. కొన్ని ప్రాంతాల్లో ఎకరానికి గరిష్టంగా రూ.1.20 కోట్లు వరకు పరిహారం ఇచ్చేందుకు అధికారులు ప్రతిపాదించడం విశేషం.

**ఐదు మండలాల పరిధిలో..**

యాదాద్రి జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో 24 గ్రామాల మీదుగా 59.33 కిలోమీటర్ల దూరంలో ఈ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి గాను 1795 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. అందులో భాగంగా యాదగిరిగుట్ట, తుర్కపల్లి మండలాల్లో సర్వే ప్రక్రియ పూర్తయింది. ఆయా మండలాల్లోని నిర్వాసితుల ఖాతాల్లో విడతల వారీగా పరిహారం సొమ్మును జమ చేస్తున్నారు. కానీ యాదగిరిగుట్ట మండలం మల్లాపురం లో సేకరించి భూమి విషయంలో కొంత గందరగోళం నెలకొంది. దీంతో బాధిత రైతులు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఇక్కడి భూములకు సంబంధించి సుమారు రూ.25 కోట్లను కోర్టులో డిపాజిట్ చేశారు.

**2013 భూ సేకరణ చట్టం ప్రకారం..**

ప్రధానంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు నోటిఫికేషన్ 2022లో విడుదల అయింది. అందుకే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా రూరల్ ప్రాంతంలో మూడు రెట్లు, అర్బన్ ప్రాంతాల్లో రెండు రెట్లు పరిహారం అందించాల్సి ఉంది. దీని ప్రకారం రూరల్ ప్రాంతాల్లో 2022 రిజిస్ట్రేషన్ వేల్యూ ఆధారంగా ఎకరానికి 12 లక్షల నుంచి 25 లక్షలు, అర్బన్ ప్రాంతాల్లో 14 లక్షల నుంచి 84 లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. అయితే ఇది తక్కువ అని.. మరింత పెంచాలని కోరుతూ తుర్కపల్లి పరిధిలోని గ్రామాలకు చెందిన నిర్వాసితులు యాదాద్రి కలెక్టర్ ను వేడుకున్నారు. దీనిపై స్పందించిన అధికారులు రూరల్ ప్రాంతంలో ఎకరానికి 35 లక్షలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చౌటుప్పల్ ప్రాంతంలో నిర్వాసితులు సైతం కలెక్టర్ ఆశ్రయించారు. 2022 నాటి విలువ ప్రకారం 50 లక్షల నుంచి 80 లక్షల వరకు పరిహారం అందించాల్సి ఉంది. ఈ మొత్తాన్ని పెంచాలని నిర్వాసితులు కోరగా.. గతంలో ఎకరా 25 లక్షల వరకు ఉన్న భూమిని... 32.80 లక్షలకు పెంచారు.. మొత్తానికైతే ఈ రీజనల్ రింగ్ రోడ్డుకు పరిహారం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నిజంగా శుభ పరిణామం.

# అధికారుల నియామకం.. మా ఇష్టమే

(మొదటి పేజీ తరువాయి)

"బీఆర్ఎస్ నియోజకవర్గ ఇనచార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి 10 ఎకరాల బతుకమ్మ కుంటను కబ్జా చేసి అమ్ముకున్నాడని, ఆ తర్వాత కేసీఆర్ అక్కడికి వస్తే.. విమానం నుంచి పూలు చల్లాడని అన్నారు. పదెకరాల బతుకమ్మ కుంటను కబ్జా చేసి అమ్ముకున్నాక పూల వర్షమే కాదు.. బంగారమే చల్లుతారని వ్యాఖ్యానించారు. బతుకమ్మ కుంటను బీఆర్ఎస్ నాయకులు కబ్జా పెట్టుకున్నారని, తిరిగి దానిపై వాళ్లే కోర్టు ధిక్కరణ కేసులు వేశారని తెలిపారు. దీనిని ఏవిధంగా చూడాలని ప్రశ్నించారు. హైడ్రా విషయంలో కబ్జాకోరులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. చెరువులు, నాలాలు, కుంటలు, ప్రభుత్వ భూములు, పార్కులను కబ్జా చేసిన వాళ్లు కోర్టులను తప్పుదోవ పట్టించి కోర్టు ధిక్కరణ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "హైడ్రా మంచి పనులు చేస్తోంది. మా ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప సంస్కరణ హైడ్రా.. అత్యుత్తమ సంస్థల్లో ఒకటి. ప్రభుత్వ పార్కులు, చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా విధి. ఆ పనిని పకడ్బందీగా చేస్తోంది. ఎన్ కన్వెన్షన్ ను కూలగొట్టింది. గండిపేట చెరువులో ఆక్రమణలు కూలగొట్టింది. అవి పేదోళ్లవా? బతుకమ్మ కుంటను ఆక్రమించుకున్నోళ్లు పేదోళ్లా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పని చేయకుండా హైడ్రాను అడ్డుకునే కబ్జాదారులకు సహకరించవద్దని కోరారు. కబ్జాదారులను కాపాడటానికి డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా కార్యాచరణ, బాధ్యతలపై ప్రభుత్వానికి స్పష్టత ఉందన్నారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇంకా పరిశీలించలేదని, ప్రభుత్వపరంగా సమీక్షిస్తామని తెలిపారు. కోర్టు ఆదేశాలను, న్యాయస్థానాన్ని గౌరవిస్తామని, భవిష్యత్తులోనూ హైడ్రా పనులను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**ఇకపై ఏటా ఫీజుల చెల్లింపు..**

రాష్ట్రంలో ఏటా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.2,200–2,400 కోట్లు అవసరమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక నుంచి ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తాన్ని అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని చెప్పారు. అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామన్నారు. క్రమం తప్పకుండా వాటిని చెల్లించేందుకు ప్రణాళికలు రచించామన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రూ.8 వేల కోట్ల బకాయిలను పెట్టి పోయిందని, ఆ బకాయిలే తమకు భారంగా మారాయని అన్నారు. కానీ, తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. దానికి బీజేపీ వంతపాడుతోందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, ఆ పార్టీ ఎంపీ ఆర్.కృష్ణయ్యకు హితవు పలికారు. గత ప్రభుత్వ బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

# రెండున్నర లక్షల కొత్త పింఛన్లు!

మరోవైపు పింఛన్ల లైవ్ అతెంటిఫికేషన్ సర్వే కొనసాగుతోంది. ఈనెల 31 లోగా ముగించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటివరకు 1,21,000 మందికి పైగా అనర్హులను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవైపు అనర్హులను తొలగిస్తూనే.. కొత్తగా అర్హులకు ఇవ్వాలని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకే ఇప్పుడు కీలక ప్రకటన చేశారు మంత్రి సీతక్క.

**పెద్ద ఎత్తున దరఖాస్తులు..**

చేయూత పింఛన్ల పథకంలో భాగంగా దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు ఈ కొత్త పింఛన్ల కోసం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2022 ఆగస్టులో చివరిసారిగా కొత్త పింఛన్లను మంజూరు చేసింది. ఆ తరువాత భర్త మరణిస్తే భార్యకు బదలాయింపు చేయడం తప్పిస్తే.. కొత్త పింఛన్లు మంజూరు చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా కొత్త పింఛన్ల పంపిణీ పై మంత్రి సీతక్క ఫుల్ క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఆగస్టు 15 నుంచి 2. 50 లక్షల కొత్త పింఛన్ల పంపిణీకి సర్కార్ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. అయితే ముందుగా ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రాధాన్యం ఇస్తోంది ప్రభుత్వం.

**బోగస్ తొలగింపు..**

తెలంగాణలో పెద్ద ఎత్తున బోగస్ పింఛన్లు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక అంచనా వేసింది. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఉన్న సమయంలో ఆ పార్టీ నేతలు ఇబ్బడి ముబ్బడిగా కొత్త పింఛన్లు మంజూరు చేశారు. ఈ క్రమంలోనే ఎక్కువగా ఫేక్ ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమానించింది. అయితే తాజాగా కొత్త పింఛన్లు ఇవ్వనున్న నేపథ్యంలో.. బోగస్ పింఛన్ల పై పూర్తిగా దృష్టి పెట్టింది. వాటి విషయంలో క్లారిటీ రావడంతో.. కొత్త పింఛన్లు అందించేందుకు రంగం సిద్ధం చేసింది. ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లు అందించేందుకు కసరత్తు చేస్తోంది. పింఛన్ లబ్ధిదారుల ఎంపికపై కూడా సరికొత్త మార్గదర్శకాలు రూపొందించింది.



# ఏపీలో స్థానిక సమరం!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. 45 రోజుల వ్యవధిలోనే మొత్తం అన్ని ఎన్నికలను పూర్తి చేయాలని చూస్తోంది. కూటమి పాలన రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇంటింటికి సర్వేకు శ్రీకారం చుట్టింది. కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి.. 15 నిమిషాల పాటు సమయం కేటాయించి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని వివరించాలని ఆదేశించింది. ఈ కార్యక్రమం నిర్వహణ వెనుక స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలన్నదే ప్రభుత్వ వ్యూహంగా తెలుస్తోంది. 45 రోజులపాటు ఈ కార్యక్రమం రాష్ట్రంలో కొనసాగనుంది. ఇది పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభం అవుతాయి. ఈ మేరకు ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**చివరిగా పంచాయతీలకు..**

చివరిగా పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 15000 పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించేందుకు భావిస్తోంది. ఈ ఎన్నికలను అక్టోబర్ మొదటి వారంలో నిర్వహించేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చింది. దాదాపు విజయదశమి నాటికి ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది. వీలైనంత త్వరగా ఈ ఎన్నికలు పూర్తి చేసి.. ఆర్థిక సంఘం నిధుల విషయంలో ఇబ్బందికర పరిస్థితులు రాకుండా చూసుకోవాలని చూస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. మరి ఆ ప్రయత్నాలు ఎంతవరకు కొలిక్కి వస్తాయో చూడాలి.

**ప్రత్యక్ష ఎన్నికల ద్వారా..**

ఈసారి మున్సిపల్ ఎన్నికలను ముందుగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. అది కూడా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా. అంటే మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ మేయర్లను ప్రజలు నేరుగా ఎన్నుకుంటారన్నమాట. ఒకవైపు కౌన్సిలర్లు / కార్పొరేటర్లకు ఒక ఓటు.. ఇంకోవైపు మున్సిపల్ చైర్మన్ లు / మేయర్లకు మరో ఓటు ఉండనుందన్నమాట. సెప్టెంబర్ మొదటి వారంలో మున్సిపల్ ఎన్నికలు పూర్తిచేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో 108 మున్సిపాలిటీలు, ఏడు నగరపాలక సంస్థలు ఉన్నాయి. వీటన్నింటికీ కార్యవర్గాలను వీలైనంత త్వరగా ఎన్నుకునేలా రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు చివరి వారంలో కానీ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. మరోవైపు ఎంపీటీసీలు, జడ్పిటిసిల ఎన్నిక జరగనుంది. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన వెంటనే ప్రాదేశిక ఎన్నికల వైపు చంద్రబాబు మొగ్గుచూపుతున్నారు. అయితే ఈసారి ప్రాదేశిక ఎన్నికలు సైతం ప్రత్యక్షతరహాలోనే ఉంటాయి. ఎంపీపీ, ఎంపీటీసీలు.. జడ్పిటిసి, జడ్పిటిసి చైర్మన్లు.. ఇలా అన్నింటికి ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ రెండో వారంలో కానీ.. మూడో వారంలో కానీ ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇప్పుడు జడ్పీ ల విభజన పూర్తి కావడంతో.. విభజిత 28 జిల్లాల్లో కొత్తగా పాలకవర్గాలు వస్తాయి.

# మళ్లీ డి లిమిటేషన్!



డి లిమిటేషన్ తో తెలంగాణలో గ్రేటర్ హైదరాబాద్ పై చేయి సాధిస్తుందన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో ప్రస్తుతం 119 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పునర్విభజనతో వాటి సంఖ్య ఏకంగా 179కి చేరుకొనుంది.

**జనాభా పెరుగుదలతో..**

రాజ్యాంగ నిబంధనలు, జనాభా లెక్కల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి సగటున 1.95 లక్షల జనాభాను ప్రామాణికంగా తీసుకుంటే.. ఈ ప్రతిపాదనతో అత్యధికంగా లబ్ధి పొందేది గ్రేటర్ హైదరాబాద్.. దాని చుట్టుపక్కల ఉండే మేడ్చల్- మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ ఐటి, రియల్ ఎస్టేట్ రంగాలు విపరీతంగా విస్తరించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుంచి నగరానికి వలసలు పెరిగాయి. ఫలితంగా పటాన్చెరు, శేరిలింగంపల్లి, కూకట్పల్లి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్ వంటి నియోజకవర్గం దాటిపోయింది. అదే మిగతా జిల్లాల్లోని ఒక సాధారణ నియోజకవర్గంలో రెండు నుంచి రెండు పాయింట్ ఐదు లక్షల ఓటర్లు ఉంటే.. గ్రేటర్ లో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. ఒక్కో నియోజకవర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండాల్సినంత జనాభా కేంద్రీకృతమైంది. ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దడమే డీ లిమిటేషన్ ప్రధాన లక్ష్యం.

**కొత్తగా 16..**

హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల ఉమ్మడి అసెంబ్లీ స్థానాలు సంఖ్య ప్రస్తుతం 29. డీ లిమిటేషన్ తో 45కు పెరిగే అవకాశం ఉంది. పటాన్చెరు, శేరిలింగంపల్లి, మేడ్చల్, కూకట్పల్లి, మహేశ్వరం వంటి అతిపెద్ద నియోజకవర్గాలను రెండు లేదా మూడు కొత్త సీట్లుగా విభజిస్తారు. దీనివల్ల కేవలం గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల అర్బన్ పరిధిలో దాదాపు 16 నుంచి 20 కొత్త అసెంబ్లీ స్థానాలు పుట్టుకొస్తాయి. అంటే రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా గ్రామీణ ప్రాంతాల కంటే ఈ గ్రేటర్ బెల్ట్ సీట్లే కీలక పాత్ర పోషిస్తాయి.

**వారికే లాభం...**

గ్రేటర్ లో సీట్ల పెంపు ఏ పార్టీకి ప్రయోజనం అనే చర్చ బలంగా నడుస్తోంది. నగర ఓటర్లలో మధ్యతరగతి, ఐటీ ఉద్యోగులు, ఆంధ్రమూలాలు ఉన్న సెటిలర్లు, ఉత్తరాది వలసదారులు ఎక్కువగా ఉంటారు. చారిత్రాత్మకంగా గ్రేటర్ హైదరాబాద్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు ఎక్కువగా ఉంటారు. ఇటువంటి నియోజకవర్గాల్లో బిజెపితో పాటు భారత రాష్ట్ర సమితికి బలమైన ఓటు బ్యాంకు ఉంది. నియోజకవర్గాల పునర్విభజనతో ఆ రెండు పార్టీలకు కలిసి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ గ్రామీణ తెలంగాణలో అత్యంత బలంగా ఉంది. గ్రేటర్ లో మాత్రం తక్కువ స్థానాల్లో నిలిచింది. అయితే గ్రేటర్లో సీట్లు పెరిగితే మాత్రం కాంగ్రెస్ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది.



# నానో కాలేజీ వ్యవహారంపై మౌనం ఎందుకు?



కథనాలు వచ్చినా కదలని అధికారులు..

## ఎవరి కోసం ఈ నిర్లక్ష్యం?

బడంగ్‌పేట్ సర్కిల్-16, నాదర్‌గుల్ పరిధిలోని నానో కాలేజీ అనుమతులపై సందేహాలు..!

## విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి?

భవన నిర్మాణం, విద్యా అనుమతులపై స్పష్టత ఇవ్వాలని స్థానికుల డిమాండ్

అనుమతులపై స్పష్టత లేక గందరగోళంలో విద్యార్థులు

పూర్తి వివరాలతో రేపటి కథనం తో మీముందుకు...

నిఘా వ్యవస్థ నిద్రిస్తే, క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది...

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్-16, నాదర్‌గుల్‌లో ఉన్న నానో కాలేజీకి సంబంధించిన అనుమతుల అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది.

ఇటీవల వెలువడిన కథనంలో ప్రస్తావించిన అంశాలపై కూడా సంబంధిత శాఖలు స్పందించకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, అమల్లో ఉన్న భవన నిబంధనలు, అలాగే విద్యా కార్యకలాపాలకు అవసరమైన అనుమతులపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. కాలేజీ యాజమాన్యం కూడా ఈ అంశాలపై ఇప్పటివరకు అధికారికంగా స్పందించకపోవడంతో సందేహాలు మరింత పెరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. అన్ని అనుమతులు సక్రమంగా ఉంటే సంబంధిత పత్రాలను బహిర్గతం చేసి ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కావడంతో ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని, అవసరమైతే నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. “బడంగ్‌పేట్ సర్కిల్-16లోని నాదర్‌గుల్ కాలేజీ వ్యవహారంపై అధికారులు మౌనం వీడతారా..? విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న సందేహాలకు ఎప్పుడు తెరపడుతుంది..?”



# ఏపీపై కాంగ్రెస్ ఫోకస్!



(మొదటి పేజీ తరువాయి)

ముగిసిన నేపథ్యంలో ఏపీ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది అధిష్టానం. ప్రస్తుతం పిసిసి అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల ఉన్నారు. ఆమె నియామకం జరిగి మూడేళ్లు అవుతోంది. అందుకే ఈసారి కొత్త నేతకు ఛాన్స్ ఇవ్వాలని హై కమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలంగా ఉంది. ఐదు రాష్ట్రాలకు గాను మూడు చోట్ల ఆ పార్టీ అధికారంలో ఉంది. కర్ణాటక, తెలంగాణ, కేరళలో అధికారం చేపట్టింది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని కూటమిలో భాగస్వామిగా ఉంది. ఈ లెక్కన ఏపీలోనే ఆ పార్టీ తగిన స్థాయిలో బలం పుంజుకోలేదు. అందుకే బలమైన నేతకు ఆ పదవి అప్పగించేందుకు అధిష్టానం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

### పుంజుకొని బలం

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చాలామంది సీనియర్ నేతలు ఉన్నారు. వారందరినీ కాదని షర్మిలకు అవకాశం ఇచ్చింది పార్టీ హై కమాండ్. అయితే పార్టీ బలం పుంజుకోలేదు కానీ.. కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచిన జగన్మోహన్ రెడ్డి ఓటమికి కారణం అయ్యారు షర్మిల. అయితే కాంగ్రెస్ గతం కంటే మెరుగు పడలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఏపీ పగ్గాలు మరో నేతకు అప్పగించేందుకు హైకమాండ్ సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. ఓ ఇద్దరు నేతల మధ్య గట్టిగానే పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ పగ్గాలు తీసుకునేందుకు ఆ నేతలు ఇప్పుడు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. దానికి కారణం జాతీయ స్థాయిలో బిజెపి గ్రాఫ్ తగ్గుతుండడం.. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ హవా కొనసాగిస్తుండడంతో ఏపీ పగ్గాలు అందుకునేందుకు నేతలు ముందుకు వస్తున్నారు.

### పల్లం రాజుకు అవకాశం..

ప్రధానంగా కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు పేరు వినిపిస్తోంది. ఆయన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పతనం అయింది. ఈ పరిస్థితుల్లో ప్రధాన రాజకీయ పార్టీల నుంచి ఆయనకు ఆహ్వానాలు ఉన్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధాన్ని పెంచుకోలేక ఆయన అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు. నరసాపురం ఎంపీగా సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రిగా కూడా అనుభవం ఉంది. అందుకే ఆయనకు పిసిసి పగ్గాలు ఇచ్చేందుకు హైకమాండ్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

### కృపారాణి వైపు మొగ్గు..

మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పిసిసి పగ్గాలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం నుంచి ఒకసారి ఆమె ఎంపీగా కూడా గెలిచారు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో జెయింట్ కిల్లర్ గా నిలిచారు. దివంగత కింజరాపు ఎర్రం నాయుడు పై గెలిచి జాతీయస్థాయిలో గుర్తింపు సాధించారు. యూపీఏ 2 ప్రభుత్వ హయాంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఆమెకు పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని హై కమాండ్ భావిస్తోంది.. బలమైన సామాజిక వర్గానికి చెందిన ఆమె వెనుకబడిన తరగతులకు చెందిన వారు. పైగా కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. అందుకే హై కమాండ్ ఆమె విషయంలో కూడా సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

లి షర్మిలకు ఆపరేషన్..

వైయస్ షర్మిల ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీతో జగన్మోహన్ రెడ్డి విభేదించిన సమయంలో ఆయన వెంట ఉన్నారు షర్మిల. తరువాత సోదరుడితో విభేదాలు తలెత్తడంతో తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు. కానీ ఆ పార్టీ అక్కడ వర్క్ అవుట్ కాలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేశారు. ఏపీ పగ్గాలను అందుకున్నారు. అయితే ఇప్పుడు ఆమె మార్పు అనివార్యంగా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో???

# టిడిపిలో చల్లారని ప్రకంపనలు!

అంచనా వేయడం వల్లే 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి చవిచూడాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. దీనిపై పార్టీలో పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. మరి ముఖ్యంగా వైసీపీ నేత అంబటి రాంబాబు తో అత్యంత చనువుగా మెలగడాన్ని ఎక్కువమంది తప్పు పట్టారు. పెద్ద ఎత్తున అభ్యంతరాలు రావడంతో టిడిపి హై కమాండ్ స్పందించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారా నోటీసులు జారీ చేసింది. పార్టీ త్రీ మెన్ కమిటీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

**తరచూ కామెంట్స్..:** గతంలో బోండా ఉమామహేశ్వరరావు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదంగా మారాయి. అయితే నాడు టిడిపి హై కమాండ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. అయితే ఆ ఘటన మరువక ముందే మొన్న మధ్యన తనకు మంత్రి పదవి రాకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పక్క పార్టీల నుంచి వచ్చిన వారికి, జూనియర్లకు అవకాశాలు దక్కడంపై ఓ రకమైన అసంతృప్తి వ్యక్తం చేస్తూ మాట్లాడారు. దానిపై దుర్మార్గం నడుస్తూ ఉండగానే.. ఇప్పుడు ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభలో హాట్ కామెంట్స్ చేయడం.. అంబటి రాంబాబు తో చనువుగా ఉండడం వంటివి హై కమాండ్కు ఆగ్రహానికి తెచ్చిపెట్టాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కిలారు రాజేష్ తో కూడిన త్రీ మెన్ కమిటీ ఎదుట హాజరుకావాలని ఆదేశించారు. దీంతో హాజరై వివరణ ఇచ్చేందుకు బోండా ఉమామహేశ్వరరావు సిద్ధపడుతున్నారు.

**ఘాటు స్పందన..:** అమరావతి వేదికగా నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బోండా ఉమామహేశ్వరరావు ఈ ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల విమర్శలను, సోషల్ మీడియా ట్రోలింగును ఆయన తీవ్రంగా ఖండించారు. గతంలో జరిగిన విషయాలనే తాను మరోసారి గుర్తు చేసి సంస్మరణ సభలో మాట్లాడాను అన్నారు. అయితే కొన్ని దుష్టశక్తులు కావాలని తన మాటలకు విపరీతార్థాలు తీస్తూ.. సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆ సభకు కేవలం తాను మాత్రమే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారని గుర్తు చేశారు. ఒకవేళ వివరణలు అడగాలనుకుంటే.. ఆ సభలో పాల్గొన్న సగం మంది కాపు నాయకుల నుంచి తీసుకోవాల్సి ఉంటుందని కామెంట్స్ చేశారు. ఈ వ్యవహారంలో పార్టీ తనపై సీరియస్ గా ఉందనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. నేనేంటో అధినేతకు బాగా తెలుసు అని.. పార్టీ క్రమశిక్షణ ఏంటో నాకు తెలుసును అని.. పార్టీకి ఇబ్బంది కలిగించేలా నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు అంటూ తేల్చి చెప్పారు బోండా ఉమామహేశ్వరరావు.

**ధీటుగా ఎదుర్కొంటా.. :** మరోవైపు బోండా ఉమామహేశ్వరరావు తీరు చూస్తుంటే మాత్రం కాస్త దూకుడుగానే ఉన్నట్టు అర్థం అవుతోంది. తాను రాజకీయాల్లోకి సులువుగా రాలేదని.. కేక్ వాక్ చేసుకుంటూ ఈ స్థానానికి రాలేదని వ్యాఖ్యానించడం విశేషం. ఎన్నో పోరాటాలు, కష్టాలు ఎదుర్కొని ఇక్కడిదాకా వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి చిన్న చిన్న వివాదాలకు లేదా బెదిరింపులకు భయపడే రకం కాదని తేల్చి చెప్పారు. పార్టీ ప్రయోజనాల కీర్తన మొదటి ప్రాధాన్యమని కూడా చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా విజయవాడ రాజకీయాల్లో బోండా ఉమామహేశ్వరరావు వివాదం నడుస్తుంది. అయితే త్రీ మెన్ కమిటీ ఎదుట బోండా ఉమా ఏం చెబుతారు? దీనికి శుభం కార్డు పడుతుందా? లేకుంటే వివాదం ముదురుతుందా అన్నది చూడాలి.

# అంతా నేరచరితులే!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పలేదు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జనతా కాక్రోచ్ ఆధ్వర్యంలో ఆందోళనలు పెరగడంతో.. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే నైతికత అనే అంశాన్ని ప్రకటించినా.. దేశ అంతర్గత వ్యవహారాల్లో శాంతిభద్రతలు పక్కదారి పట్టి అవకాశం ఉన్నందున కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించింది. అయితే కేంద్రం అనుమానిస్తున్నట్టుగానే.. ఈ ఆందోళనను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నాలు జరిగినట్లు అర్థం అవుతుంది. ఏకంగా 2873 మంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఢిల్లీ పోలీసులు గుర్తించారు.

**సి సి ఫుటేజీల ద్వారా గుర్తింపు..:** జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనలకు సంబంధించి సిసి ఫుటేజీలు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆందోళనకారుల విషయంపై ఆరా తీశారు ఢిల్లీ పోలీసులు. నిరసనల్లో పాల్గొన్న వారిలో మొత్తం 2873 మందికి నేర చరిత్ర ఉంది. వీరిలో 989 మందిపై గతంలోనే క్రిమినల్ కేసులు నమోదైనట్లు గుర్తించారు. 101 మంది హత్య కేసుల్లో నిందితులు కాగా.. 284 మంది దోపిడి, దొంగతనం వంటి కేసుల్లో ఉన్నారు. 92 మంది అత్యాచారం, మహిళలు, చిన్నారులపై నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఆరుగురుపై ఫోక్సో కేసులు ఉన్నాయి. వీరిలో చాలామంది పై ఒకటి కంటే ఎక్కువ క్రిమినల్ కేసులు నమోదైనట్లు దర్యాప్తులో అధికారులు గుర్తించారు.

**కేంద్రం ఉక్కు పాదం..:** నీట్ ప్రశ్న పత్రాల లీకేజీ పై జంతర్ మంతర్ వద్ద జూలై 20 నుంచి 25 వరకు నిరసన కార్యక్రమాలు జరిగాయి. వాటికి సంబంధించి సీసీటీవీ ఫుటేజ్, డిజిటల్ విశ్లేషణ ద్వారా ఢిల్లీ పోలీసులు గుర్తించారు. ఈ వివరాలను సంబంధిత దర్యాప్తు సంస్థలకు కూడా అందజేశారు. నిరసనల సందర్భంగా పోలీసులపై దాడులు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, వాహనాల విధ్వంసం జరిగిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అయితే ఇంత స్థాయిలో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు పట్టు పడటంతో..జెన్ జీ ఉద్యమకారులకు కేసులు ఇప్పట్లో మోక్షం కలిగే అవకాశం లేదు. అయితే దీనిపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ఉద్యమంపై వెనక్కి తగ్గినట్టే తగ్గి.. ఈ కేసుల ద్వారా నీరు గార్చే ప్రయత్నం చేస్తోందన్న టాక్ వినిపిస్తోంది.


**మానవ నాగరికతా ప్రస్థానంలో ప్రగతి ఎంత వేగంగా పరుగులు తీస్తోందో, అంతకురెట్టింపు వేగంతో మానవీయ విలువలు, ప్రకృతితో అనుబంధం క్షీణించిపోతున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, ఆర్థిక స్వావలంబన సమాజాన్ని మునుపెన్నడూ లేని శిఖరాలకు చేర్చాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, ఈ భౌతిక పురోగతి వెనుక మనిషి తన సహజసిద్ధమైన జీవన శైలిని, ఆత్మీయ అనుబంధాలను బలిపీఠంపై పెడుతున్నాడనేది కఠోర వాస్తవం. వెలుగుల వెనుక దాగున్న ఈ చీకటి కోణాన్ని లోతుగా పరిశీలిస్తే, వికాసం పేరిట మనం కోల్పోతున్నది.**

వ్యాధుల దాడి మన పూర్వీకుల సుదీర్ఘ ఆరోగ్యానికి వారు భుజించిన సహజ ఆహారమే ప్రధాన కారణం. ఇంటి పెరట్లో పండించిన కూరగాయలు, స్వచ్ఛమైన పాలు, తేనె, నెయ్యి వంటి సహజ సిద్ధ ఉత్పత్తులు వారి శరీరానికి రక్షణ కవచాల్లా నిలిచేవి. అయితే, ప్రస్తుత మార్కెట్ వ్యవహారంలో రసాయనాలు, ప్రిజర్వేటివ్‌లు లేని ఆహార పదార్థాన్ని ఊహించడమే కష్టంగా మారింది. ఫాస్ట్ ఫుడ్ సంస్కృతికి అలవాటుపడిన నేటి తరం, ఆకర్షణీయమైన రంగులు, కృత్రిమ రుచుల వెనుక ఉన్న విషప్రభావాలను గమనించలేకపోతోంది. దీని దుష్ఫలితంగా చిన్న వయసులోనే మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బుల వంటి జీవనశైలి వ్యాధుల బారిన పడుతున్నారు. శరీరానికి అవసరమైన సహజ పోషణ దూరమై, ప్రాసెస్ చేసిన ఆహారమే జీవనాధారంగా మారడం మన నాగరికత చవిచూస్తున్న పెద్ద విపత్తు.సంస్కృతి, సంప్రదాయాల్లో పెరుగుతున్న కృత్రిమత్వం భారతీయ సనాతన సంస్కృతి ప్రాథమికంగా ప్రకృతి ఆరాధనపైనే ఆధారపడింది. చెట్లను, నదులను, వీడియో గేమ్‌లు వచ్చి చేరాయి. దీనివల్ల నేటి తరం పిల్లలు సహజ పర్యావరణంతో ఆడుకునే అమూల్యమైన అవకాశాన్ని కోల్పోతున్నారు.లావాదేవీలుగా మారిన భావోద్వేగాలు సమాజంలో మానవ సంబంధాలు, కరుణ, సానుభూతి వంటి ఉచ్ఛమైన భావోద్వేగాలు కూడా ఇవాళ లాభనష్టాల లెక్కల్లోకి మారిపోయాయి. ఎవరికైనా సహాయం చేయాలన్నా దీనివల్ల నాకేంటి ఉపయోగం అనే స్వార్థపూరిత ధోరణి పెరుగుతోంది. నిరంతరం సాగే పోటీ ప్రపంచంలో ఇతరుల కంటే ముందుండాలనే తీవ్రమైన తాపత్రయంలో మనుషులు తమ సున్నితమైన భావాలను కోల్పోతున్నారు. నేటి యువతలో పెరిగిపోతున్న తీవ్రమైన మానసిక ఒత్తిడి, ఆందోళనలకు ఈ యంత్రసమానమైన జీవనశైలియే ప్రధాన కారణమని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పునరాలోచన దిశగా సమాజం అడుగులు ఈ రకమైన నిరాశాజనక పరిస్థితులు ఉన్నప్పటికీ, సమాజంలో కొంత సానుకూల మార్పు కనిపిస్తుండటం ఊరటనిచ్చే అంశం.

# ఆధునికత మెరుపులు...
# అనుబంధాల మసకలు

ఎంతో స్పష్టమవుతుంది.కాంక్రీట్ అడవుల్లో ప్రకృతి బావురుమంటోంది ఒకప్పుడు ప్రతి మనిషి ఉనికి ప్రకృతితో ముడిపడి ఉండేది. కోకిలల కిలకిలారావాలు, వేకువజామున వీచే చల్లని గాలులు, వర్షపు చుక్కలకు పరవశించే నేల మట్టి వాసనలు సగటు జీవి అనుభవాల్లో భాగమయ్యేవి. కానీ నేడు నగరీకరణ పేరిట విచక్షణారహితంగా మారుతున్న కాంక్రీట్ అడవుల్లో నలువైపులా ఇరుకు గదులే దర్శనమిస్తున్నాయి. ఆకాశాన్ని తాకే భవనాల కోసం మహావృక్షాలను నేలకూల్చడం, పారిశ్రామిక వ్యర్థాలతో జీవనదులను కలుషితం చేయడం, గాలిలో విష రసాయనాలను నింపడం సర్వసాధారణమైపోయింది. ఫలితంగా వాతావరణ సమతుల్యత దెబ్బతిని, ప్రకృతి వైపరీత్యాలు ఉత్పాతాల్లా విరుచుకుపడుతున్నాయి. ఆధునిక మానవుడు తాను సృష్టించుకున్న ఈ కృత్రిమ సామ్రాజ్యంలో బందీగా మారి, అసలైన జీవనాధారమైన ప్రకృతి ఉనికినే మరిచిపోతున్నాడు.అనుబంధాల స్థానంలో డిజిటల్ తెరల రాజ్యమేలుతోంది సాంకేతికత మనుషుల మధ్య భౌతిక దూరాలను తగ్గించిందనే ప్రచారం విస్తృతంగా సాగుతున్నప్పటికీ, మానసికంగా హృదయాల మధ్య యోజనాల దూరాన్ని పెంచిందనేది నగ్నసత్యం. ఒకే కప్పు కింద నివసించే కుటుంబ సభ్యుల మధ్య కూడా ఇవాళ ప్రత్యక్ష సంభాషణలు కరువయ్యాయి. ప్రతిఒక్కరూ చేతిలో స్మార్ట్‌ఫోన్‌కే పరిమితమైపోతున్నారు. ఎదురుగా ఉన్న కంటిముందు మనుషులను పలకరించే తీరిక లేక, సామాజిక మాధ్యమాల్లోని అపరిచితుల కృత్రిమ ప్రపంచంలో విహరిస్తున్నారు. పండుగ శుభాకాంక్షలు, సుఖదుఃఖాల పలకరింపులు సైతం కేవలం వాట్సాప్ సందేశాలకు, సామాజిక జాలాల్లో లైకులు, కామెంట్లకే పరిమితమవుతున్నాయి. ముఖాముఖి పలకరింపులు, ఆత్మీయ ఆలింగనాలు పూర్తిగా మాయమవుతున్న ఈ రోజుల్లో, పెరిగిపోతున్న ఈ కృత్రిమత్వం మనుషుల్లో తీవ్ర ఒంటరితనాన్ని, మానసిక కుంగుబాటును పెంచి పోషిస్తోంది.కల్తీమయమైన పౌష్టికాహారం జీవనశైలి



పశుసంపదను దైవ స్వరూపాలుగా పూజించే గొప్ప సాంప్రదాయం మనది. కానీ, ఆధునికత పేరిట ఈ మూల విలువలను మనం నెమ్మదిగా కాలరాస్తున్నాం. పండుగల వేళ వాడే ప్లాస్టిక్ అలంకరణలు, విచక్షణారహితంగా వినియోగించే రసాయన రంగులు పర్యావరణ వ్యవస్థను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల నిమజ్జనాలు జలవనరులను విషతుల్యం చేస్తున్నాయి. మరోవైపు జానపద కళలు, పల్లెటూరి గ్రామీణ క్రీడలు కాలగర్భంలో కలిసిపోతుండగా, వాటి స్థానంలో డిజిటల్

చాలామంది ప్రజలు తిరిగి తమ మూలాల వైపు పయనించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సేంద్రియ వ్యవసాయం, యోగా, ధ్యానం వంటి ప్రాచీన పద్ధతులకు ప్రాచుర్యం పెరుగుతోంది. నగరాల యాంత్రిక జీవనంలో అలసిపోయిన పౌరులు వారాంతాల్లో ప్రశాంతత కోసం పల్లెలకు, అడవులకు బాట పడుతున్నారు. సాంకేతికతకు దూరంగా గడిపే డిజిటల్ డిటాక్స్ సంస్కృతి వేగంగా విస్తరిస్తోంది. ఇది ఖచ్చితంగా శుభపరిణామమే అయినప్పటికీ, ఇది కేవలం పరిమిత సంఖ్యలో ఉన్న ప్రజలకే కాకుండా, సమాజంలోని అన్ని వర్గాల్లోనూ ఒక చైతన్యవంతమైన ఉద్యమంగా మారాల్సిన అత్యవసర పరిస్థితి ఉంది.ముగింపు నాగరికత పురోగమించడం సాంకేతిక పురోగతికి సూచిక అనడంలో సందేహం లేదు. కానీ, ఆ పురోగతి మానవత్వాన్ని, ప్రకృతి ఉనికిని బలికోరేదిగా ఉండకూడదు. సాంకేతిక పరిజ్ఞా నాన్ని మన అవసరాలకు ఉపయోగిస్తూనే, మన మూలాలను పరిరక్షించుకోవాలి. భావితరాలకు ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, కుటుం బంతో నాణ్యమైన సమయాన్ని గడుపుతూ, సహజమైన ఆహార అలవాట్లను పెంపొందిం చుకోవాలి. అప్పుడే మనం కోల్పోయిన సహజత్వాన్ని తిరిగి పొందగలుగుతాం. భౌతిక వికాసంతో పాటు మానవీయ విలువలు వికసించినప్పుడే అది నిజమైన నాగరికత అవుతుంది.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169




## బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గింపుపై బీఆర్ఎస్ ఆగ్రహం

గండిపేట(క్రైమ్ మిర్రర్): బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్‌కు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని ఉపసంహరించుకోవడం రాజకీయ కక్షసాధింపేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా. కురువ విజయ్ కుమార్ ఆరోపించారు. డా. కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను భయపెట్టే ప్రయత్నంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన విమర్శించారు. తెలంగాణ హైకోర్టు హైడ్రా అంశంపై చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడిన కొన్ని గంటల్లోనే ఆయనకు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని వెనక్కి తీసుకోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించడం కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన విషయం కాదని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతి గొంతుకకు హెచ్చరిక పంపే చర్యగా కనిపిస్తోందని పేర్కొన్నారు. విమర్శలను వాదనతో ఎదుర్కోలేని ప్రభుత్వం భద్రతను తగ్గించడం అధికార అహంకారానికి నిదర్శనమని, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం ప్రశ్నించే నాయకులను బలహీనపరచాలని చూడటం ప్రజాస్వామ్య వైఫల్యమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో గన్‌మెన్ల భద్రతను కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్‌కు గతంలో ఉన్న బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, భద్రతా ఏర్పాట్లను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా నాయకుల భద్రతతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరిస్తూ, ఈ చర్యను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా సమక్షంలో జిల్లా కేంద్ర గ్రంథాలయానికి జేఈఈ -- ఐఐటీ అధ్యయన పుస్తకాల విరాళం



క్రైమ్ మిర్రర్ ఖమ్మం : ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల ప్రయోజనార్థం కోసం జేఈఈ మెయిన్స్ , జేఈఈ అడ్వాన్స్ ఐఐటీ మరియు ఇతర ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విలువైన అధ్యయన పుస్తకాలను శ్రీ తుమ్మా గణేష్ సాయి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ ఐఐటీ ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ( సి యస్ ఇ ) లో ప్రవేశం పొందిన శ్రీ తుమ్మా గణేష్ సాయి , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (కె యమ్ సి ) లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ తుమ్మా ధరణి కుమార్ కుమారుడు అని పేర్కొంటూ తన విజయానికి ఉపయోగపడిన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల సేకరణను నిరంతరం విస్తరిస్తున్నామని జేఈఈ ఐఐటీ ఎన్ఐటీ ఐఐఐటీ తదితర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని చైర్మన్ పేర్కొన్నారు . ఉన్నత విద్యలో విజయాలు సాధించిన విద్యార్థులు తమకు ఉపయోగపడిన పుస్తకాలను గ్రంథాలయాలకు విరాళంగా అందించి , భావితర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (ఖమీజ) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ తుమ్మా ధరణి కుమార్ స్వయంగా పాల్గొని తన కుమారుడు శ్రీ తుమ్మా గణేష్ సాయితో కలిసి అధ్యయన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా శ్రీ తుమ్మా గణేష్ సాయిని అభినందించి ఆయన ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే శ్రీ తుమ్మా ధరణి కుమార్‌ను అభినందిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా విలువైన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించిన వారి కుటుంబ సేవాభావాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు , సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు .

# కందుకూరు రెవెన్యూ పరిధిలో
# ‘భూ “ఆక్రమణలు....?



**‘భూ’ విక్రయాలపై వివరణ అడిగితే ఏం ఆర్ ఓ మౌనం ఎందుకు......?**

**సీలింగ్ పట్టా భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించరని ఆరోపణలు...!;**

**పెద్దమ్మ తండాలో 28 ఎకరాల సీలింగ్ పట్టా భూములు విక్రయించరా....?**

**పెద్దమ్మ తండాలో 28 ఎకరాల ప్రభుత్వ భూమిని 30 లక్షలకు విక్రయించారని ఆరోపణలు....?**

**సీలింగ్ పట్టా భూములు అమ్మితే వారికి ఇచ్చిన పట్టాలు రద్దు చేస్తాం --- ఎం ఆర్ ఓ గోపాల్**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగా రెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలో పులిమామిడి రెవెన్యూ,పెద్దమ్మ తండాలో సీలింగ్ భూములు అమ్మిన కొన్న చర్యలు తీసుకుంటామని కందుకూరు ఎమ్మార్వో గోపాల్ హెచ్చరించారు...కందుకూరు మండలం పెద్దమ్మ తండాలో 28 ఎకరాల సీలింగ్ భూమి సర్వే నంబర్ 74 ,75 లో కబ్జా జరిగిందని వస్తున్న ఆరోపణలు ఎం ఆర్ ఓ దృష్టికి పత్రిక విలేకరులు ప్రశ్నించగా ...దానికి ఎమ్మార్వో గోపాల్ వివరణ ఇచ్చారు. పెద్దమ్మ తండా సర్వేనెంబర్ 74,75 సీలింగ్ పట్టా భూమిలో ఎవరైతే పొలము దున్ని సాగు చేయారో వారికి ఫామ్ 1 నోటీసులు జారీ చేయాలని ఆర్ డి ఓ ఏం ఆర్ ఓ కు ఆదేశాలు జారీ చేశారన్నారు. సీలింగ్ భూమిని ఇతరులకు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటమని తెలిపారు.సీలింగ్ భూమిలో రైతులు మాత్రమే వ్యవసాయం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హెచ్చరించారు. సీలింగ్ భూమిలో రైతులకు వ్యవసాయం చేసుకునే హక్కు ఉంటుందని అన్నారు. రైతులు వ్యవసాయం చేసుకోక రైతుల పేరు చెప్పి ఎవరు భూమిని స్వాధీనం చేసుకున్న అమ్మిన కొన్న చట్టపరమైన చర్యలు తీసుకొని సీలింగ్ భూముల పట్టాలను రద్దు చేస్తామని ఎమ్మార్వో గోపాల్ తెలిపారు. ఇతరులు కబ్జా చేసినట్టు ఆరోపణలు రాగానే జి పి ఓ తో పూర్తి విచారణ జరిపించడం జరిగిందని రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అక్కడ మట్టి పోసి చదును చేసుకుంటున్నారని అక్కడ రైతులు వ్యవసాయం మాత్రమే చేయాల్సి ఉంటుందని ఎమ్మార్వో అన్నారు. ఎవరు ఎలాంటి కబ్జాకు పాల్పడిన వెంటనే భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం నిరుపేద రైతులకు వ్యవసాయం చేసుకుని జీవనోపాది చేసుకోవాలి. కానీ ప్రైవేటు వ్యక్తులకు భూములు విక్రయించకూడదని రైతులకు ఎం ఆర్ ఓ గోపాల్ హెచ్చరించారు.



## సెక్యూరిటీ గార్డ్ కి రావలసిన వేతనం ఇప్పించిన... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, జూలై 28 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల ఇండస్ట్రీలోని "శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ లో" సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది.ఏ కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, సెక్యూరిటీ కృష్ణారావు నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. కృష్ణారావు గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఉండగా అవి ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావుని ఇబ్బంది పెడుతూ పంపించేవారూ, కార్మికుడు కృష్ణారావుకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియురాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు కి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మొత్తం, గత సంవత్సరం ఒక్క నెల డిసెంబర్ వేతనం ఇప్పించడం జరిగింది. సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం



చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో పాము కలకలం

### ఖాళీ స్థలంలో చెత్త పేరుకుపోవడమే కారణం?

**కుత్బుల్లాపూర్, జూలై 28 (క్రైమ్ మిర్రర్):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పొలాల బస్తి, రోడ్ నంబర్ 7 లో మంగళవారం పాము కలకలం సృష్టించింది. ఓ స్థానిక నివాసి ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో, అక్కడ పెద్ద ఎత్తున ఎలుకలు, పాములు సంచరిస్తున్నాయని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితు తెలిపిన వివరాల ప్రకారం తన ఇంటికి ఆనుకుని ఉన్న ఖాళీ ప్లాట్లో గల చెత్తాచెదారం వల్ల నిత్యం ప్రమాదకరమైన పాములు ఇంటి పరిసరాల్లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పెద్ద పాము సంచరించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఈ విషయంపై సదరు ఖాళీ స్థలం యజమానికి ఎన్నిసార్లు విన్నవించినా, చెత్తను తొలగించి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచమని వేడుకున్నా అతను పెడచెవిన పెడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. యజమాని నిర్లక్ష్యం వల్ల తమ ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత జీహెచ్ఎంసీ (+ఎవీజ) అధికారులు స్పందించి, సదరు స్థల యజమానికి నోటీసులు జారీ చేసి, ఖాళీ ప్లాట్లోని చెత్తను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని బస్తి వాసులు కోరుతున్నారు.



## దత్తాత్రేయ కాలనీలో గురుపౌర్ణమికి అన్ని ఏర్పాట్లు.. శ్రీధర్ పంతులు

**కూకట్ పల్లి, జూలై 28 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధి దత్తాత్రేయ కాలనీలోని శ్రీషిరిడీ సాయిబాబా దేవస్థానంలో నేడు గురుపౌర్ణమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ పంతులు శ్రీధర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ పరాభవ నామ సంవత్సర దక్షిణాయన గ్రీష్మరుతు ఆషాడ మాస శుద్ధ పౌర్ణమి అనగా నేడు గురు పౌర్ణమి ఉ॥ గం.05-15ని.లకు కాకడ హారతి, 06-00 గం.లకు శ్రీషిరిడి సాయిబాబా కు పంచామృత, రసపంచామృత, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమం, ఉ॥ గం. 08-30 ని.లకు మహా అలంకరణ ధూప దీప మహా నైవేద్యం, ఉ॥ గం.09-00 లకు మహా మంగళ హారతి, అనంతరము భక్తులకు దర్శనం ఆశీర్వాదం, తీర్థప్రసాద కార్యక్రమం, మ॥ గం.12-00 లకు మధ్యాహ్న హారతి అనంతరం 12-30 ని॥లకు అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.



**క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు కంటెంట్ రైటర్లు కావలెను**

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**

## మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష

### పటాన్చెరు పోక్సో కేసులో ప్రత్యేక కోర్టు తీర్పు..

### రూ. 1,000 జరిమానా విధింపు



**పటాన్చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 28:** మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి సంగారెడ్డి ప్రత్యేక పోక్సో కోర్టు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే రూ. 1,000 జరిమానా చెల్లించాలని, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ప్రత్యేక పోక్సో న్యాయమూర్తి శ్రీమతి ఆర్. శ్రీలేఖ తీర్పు వెలువరించారు. 2021లో పటాన్చెరు పోలీస్ స్టేషన్లో క్రైం నెం. 104/2021గా భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 376, 511తో పాటు పోక్సో చట్టం--2012లోని సెక్షన్లు 7, 8 కింద కేసు నమోదు చేశారు. విచారణలో మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించి ఆమె గౌరవాన్ని అవమానించే ఉద్దేశంతో దాడి చేసినట్లు రుజువుకావడంతో భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 354 కింద నేరం నిర్ధారణ అయింది. ఈ కేసులో నిందితుడు వడ్డె వీరమల్లయ్య (57), హత్నూర మండలం పల్పనూర్ గ్రామానికి చెందిన కూలీగా గుర్తించారు. కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. సుర్రెడ్డి, బాధితురాలికి న్యాయ సహాయం అందించిన భరోసా లీగల్ కౌన్సిలర్ ఎస్. అపర్ణతో పాటు భరోసా బృందం, కేసును దర్యాప్తు చేసిన అప్పటి పటాన్చెరు ఎస్ఐ ప్రసాద్రావు, ప్రస్తుతం ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్, కోర్టు డ్యూటీ అధికారి టి. ప్రసన్న లక్ష్మి, ప్రత్యేక పోక్సో కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ బి. శంకర్, జిల్లా లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ తదితరులను అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి అభినందించారు.



## 3నెలలుగా జీతాలు లేవని ఇప్పించాలని డీఆర్డీఓ నాగిరెడ్డికి వినతిపత్రం అందచేసిన వీబీజీ రామ్ జీ ఫీల్డ్ అసిస్టెంట్లు

**ఆత్మకూరు(ఎం), జూలై28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వీబీజీ రామ్ జీ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని జీతాలు ఇప్పించాలని డిఆర్డిఓ టి నాగిరెడ్డికి వినతి పత్రం ఇచ్చిన వీబీజీ రామ్ జీ ఫీల్డ్ అసిస్టెంట్లు.ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ రెండు రోజులలో మీ జీవితాలు మీ ఖాతాలో జమవుతాయి అని ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలపడం జరిగింది అని అన్నారు.

## రహీంఖాన్ పేట చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా శ్రీరాముల భావన ఋషి

### సన్మానించిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గం



**ఆత్మకూరు(ఎం),జూలై28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన శ్రీరాముల భావన ఋషిని పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో వారిని పాలక వర్గ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించే విదంగా సమిష్టిగా కృషి చేద్దామని కోరామని తెలిపారు . చేనేత సహకార సంఘాలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , రాపోలు శ్వేత వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు .

## శంకర్పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్పర్సన్ సాత ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ -- శంకర్పల్లి:** శంకర్పల్లిలోని మణి గార్డెన్లో మంగళవారం శంకర్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ చైర్పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ ప్రశాంత్ రెడ్డికి పూల గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, శంకర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం వెంకట్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి కలిసి ప్రశాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి, ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, యువతను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బొల్లారం ప్రశాంత్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.అవసరమైతే దీనికి ఫోటో క్యాప్షన్ కూడా సిద్ధం చేస్తాను.





# భవన నిర్మాణ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ

## కేంద్ర ప్రభుత్వ పథకాలతో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భద్రత

## జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్‌పల్లి, జూలై 28 (క్రైమ్ మిర్రర్) :** భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన కార్మికుడికి చేరేలా జనసేన పార్టీ కృషి చేస్తోందని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్ట్ ఎమ్మెల్యే, పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఏ.వి.బి.పురంలో గత రెండు వారాలుగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక నమోదు కార్యక్రమంలో లేబర్ కార్డులు, ఈ-శ్రమ్ కార్డులు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులు, ఇతర అసంఘటిత రంగ కార్మికులకు శ్రామిక గుర్తింపు కార్డులను ప్రేమ కుమార్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ-శ్రమ్ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికుల వివరాలు ప్రభుత్వ పరిధిలోకి వస్తాయని, వివిధ సంక్షేమ పథకాల అమలులో వారికి ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. అలాగే లేబర్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీమా సదుపాయాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న పథకాలు వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నాయని పేర్కొన్న ప్రేమ కుమార్, ప్రతి కార్మిక కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్మికులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని అర్హత మేరకు అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి జీవనోపాధి మెరుగుదలకు జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి నమోదు శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, ఏ.వి.బి.పురం జనసైనికులు టి. ప్రసాద్ రావు, వై. దనుజయ్, బి. రాము, జి. దుర్యోదన, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ-శ్రమ్, లేబర్ కార్డులను స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




## తల్లిపాలతో పాటు పోషకాహారం కూడా అత్యవసరం

### అంగన్వాడి టీచర్ అలివేల

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బిడ్డ ఆరోగ్యవంతంగా ఎదగాలంటే తల్లిపాలతో పాటు పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని కూడా తప్పనిసరిగా అందించాలని సుభాష్‌నగర్ అంగన్వాడి టీచర్ అలివేల పేర్కొన్నారు. సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శిశువులకు సరైన సమయంలో పోషకాహారం అందించడం వల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని ఆమె వివరించారు. తల్లిదండ్రులు పిల్లల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు లక్ష్మమ్మ, సువర్ణ, రెహానా, మమత, సౌందర్య, జైనబ్, శారద, సాబేరతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి రూరల్ మండలంలో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి..

### సహకరించిన సిబ్బందికి తహాశీల్దార్ అభినందనలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలో తొలి 100 శాతం డిజిటలైజేషన్‌ను కల్వకుర్తి రూరల్ మండలంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తహాశీల్దార్ తెలిపారు..ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన కార్యాలయ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామాల బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు, బీఎల్ఏలు, గ్రామ స్థాయి నాయకులు, జీపీఓలకు తహాశీల్దార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సమిష్టి కృషి, సమన్వయంతో డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయగలిగామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకార స్ఫూర్తితో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తహాశీల్దార్ ఆకాంక్షించారు.

## మాదాపూర్‌లో రెండు వేర్వేరు ఆత్మహత్య ఘటనలు..

### కేసులు నమోదు.....





మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రెండు వేర్వేరు ఆత్మహత్య ఘటనలు చోటుచేసుకున్నాయి. ఖానామెట్‌లోని అపర్ణ ఆర్చిడ్స్ విల్లా నెం.33లో హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన సునీలతా దాస్ (20) తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా, పత్రికానగర్‌లోని శ్రీ లక్ష్మీ ఉమెన్స్ హాస్టల్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న రమినేని మంజూష (24) కూడా తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు రెండు ఘటనాస్థలాలకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పంచనామాలు నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదుల మేరకు వేర్వేరుగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, మరణాలపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. రెండు ఘటనలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

# అల్లాపూర్‌లో ఉర్దూ--తెలుగు పాఠశాలలు, కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖాన ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### కైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకే కేటాయించాలి

### స్థానికేతరుల కేటాయింపులపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్





**కూకట్‌పల్లి, జూలై 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమమే లక్ష్యంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లోని సర్వే నంబర్--18లో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల విద్యా, వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉర్దూ మీడియం, తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ (కమిటీ) హాల్, బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా, ఆ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించేందుకు ప్రహరీ గోడ నిర్మించిన జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ మనుచౌదరి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ గృహాల కేటాయింపుల అంశాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ గృహాలు స్థానిక పేద, నిరుపేద కుటుంబాలకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి, కొందరు మంత్రులు, ప్రభుత్వ అధికారులు చేసిన సిఫార్సుల ఆధారంగా ఇళ్ల కేటాయింపులు జరిగితే అది స్థానిక నిరుపేదలకు తీవ్ర అన్యాయం అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థానికేతరులకు జరిగిన కేటాయింపులను పునఃసమీక్షించి, అవసరమైతే వాటిని రద్దు చేసి, పూర్తి పారదర్శకతతో అర్హులైన స్థానిక పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అలాగే ఈ కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగాయనే అనుమానాల నేపథ్యంలో విజిలెన్స్ విచారణ నిర్వహించాలని కూడా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి, ఎమ్మెల్యే ప్రస్తావించిన ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, సబియా గౌసిద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్, సత్యం, వీరారెడ్డి, చాంద్, జావిద్, సంజీవ్, జ్ఞానేశ్వర్, శ్యాంసుందర్ రెడ్డి, సంజీవరెడ్డి, జుబేద్, రాము తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఓటర్లపై సమీక్ష సమావేశం



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ జులై 28;** జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఓటర్ల నమోదు ప్రక్రియపై ముఖ్యమైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ కొత్తపేట్ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, చైతన్యపురి అధ్యక్షుడు నవీన్ కుమార్, కొత్తపేట్ డివిజన్ ఇన్‌చార్జ్ ఎస్ఐఆర్ మాధవ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ఇప్పటివరకు కొత్తపేట్ డివిజన్‌లో సుమారు 50 శాతం ఎస్ఐఆర్ ఓటర్ల దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 31 తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోలేని వారు వెంటనే తీసుకోవాలని, ఇప్పటికే తీసుకున్న వారు వాటిని నింపి సంబంధిత అధికారులకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి అర్హుడూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్



**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం శంకర్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రశాంత్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్ ప్రశాంత్ రెడ్డికి పూల గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాసెట్టి చంద్రమోహన్ మాట్లాడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రశాంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేస్తూ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశాలు కలగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి అర్హుడూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి :ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఓపీ నిర్వహణకు ప్రామాణిక విధానాలు (ఎస్ఓపీ) తప్పనిసరిగా అమలు చేయాలి**

**ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

**ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణ (పేషెంట్ కేర్)కు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆసుపత్రి నిర్వహణలో సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రి నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, వైద్య సేవల నాణ్యత, పేషెంట్ కేర్ అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ నిర్వహణకు అవసరమైన ప్రామాణిక విధానాలు (ఎస్ఓపీ) తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. రోగుల అవసరాలకు అనుగుణంగా మందులు, ఇతర వైద్య సామగ్రిని నిరంతరం అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఏ మందునూ ప్రైవేటుగా కొనుగోలు చేయాలని సూచించ కూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న సమస్యలను మళ్లీ తలెత్తకుండా శాశ్వతంగా పరిష్కరిం చాలని సూచించారు. పార్కింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలపై ప్రత్యేక నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి లభించిన పోస్టులను ఔట్‌సోర్సింగ్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, దరఖాస్తులు రాకపోతే వైద్యులు తమ వృత్తిపరమైన పరిచయాలు, స్నేహితుల వర్గం, నెట్‌వర్క్‌ను వినియోగించి అర్హులైన అభ్యర్థులను తీసుకువచ్చి పోస్టులు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పోస్టులు భర్తీ కాకపోవడం మన వైఫల్యంగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. వైద్యులు కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా సమర్థవంతమైన పరిపాలకులుగా కూడా వ్యవహరించాలని, సమస్యలను గుర్తించడమే కాకుండా పరిష్కారాలను సృష్టించే దిశగా పనిచేయాలని సూచించారు. తన గత సేవాకాలంలో వైద్యులు తమ నెట్‌వర్క్ ద్వారా హనుమకొండ నుంచి ములుగు వరకు వైద్యులను తీసుకువచ్చి సేవలు అందించిన అనుభవాన్ని వివరించారు. ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో మొత్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయో, వాటిలో ఎన్ని పోస్టులకు ఔట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసేందుకు అనుమతి లభించిందో, ఎన్ని పోస్టులకు అనుమతి లేదో, అనుమతి ఉన్నప్పటికీ ఎందుకు భర్తీ కాలేదో పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇదే నివేదికలో పారామెడికల్ సిబ్బంది ఖాళీల వివరాలను కూడా చేర్చి, అన్ని ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సూచించారు. ఆసుపత్రి భద్రతను మరింత బలోపేతం చేసేందుకు 8 లక్షలతో మంజూరు చేసిన భద్రతా పనులను వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని, ఆస్పత్రిలో మంజూరైన నిధులతో పూర్తి స్థాయిలో పనులు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ప్రతి గదిని పరిశీలించి పైకప్పుల లీకేజీలు సహా అవసరమైన మరమ్మతులను అంచనా వేసి, రోగి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టాల్సిన సివిల్ పనుల ప్రతిపాదనలు అంచనాలతో సహా ఆగస్టు 10వ తేదీలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి కొనుగోళ్ల కోసం సరఫరాదారుల ఎంపానెల్‌మెంట్‌ను పారదర్శకంగా నిర్వహించాలని, అవసరమైన వస్తువులు, ధరలు, ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి రికార్డులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిధులను అత్యంత బాధ్యతా యుతంగా, సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. ఆసుపత్రి భద్రతా సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆసుపత్రిలోని ఓపీ విభాగం, వార్డులు, ఐసీయూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఐతీ. నరేందర్, ప్రభుత్వ మెడికల్ కళాశాల పర్యవేక్షకులు ఐతీ.డా. రాజేశ్వర రావు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి లో డాగ్ స్క్వాడ్ తో కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు సోమవారం నాంపల్లి మండల పరిధిలో పోలీసులు డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి కిరాణా షాపులు, పాన్ షాపులు, ఇతర రద్దీ ప్రదేశాలలో గంజాయి, మాదకద్రవ్యాలు, గుట్కా, ఇతర అక్రమ నియంత్రణ లక్ష్యంగా ముమ్మర సోదాలు చేపట్టారు. స్థానిక ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ ను వినియోగించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కిరాణా దుకాణాల పేరుతో ఎవరైనా నిషేధిత గుట్కాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతను తప్పుదోవ పట్టించే అక్రమ వ్యాపారాలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలపై నిరంతర అప్రమత్తత అవసరం: సీపీ సుమతి




**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ , జూలై 28;** శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బీ. సుమతి సూచించారు. మంగళవారం వనస్థలిపురం ఏసీపీ కార్యాలయాన్ని ఆమె సందర్శించి, పరిధిలోని పోలీసుల విధి నిర్వహణ, శాంతిభద్రతల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసుల వివరాలు, సిబ్బంది పనితీరు, నిర్వహణ రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సైబర్ నేరాలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏసీపీ కార్యాలయ ఆవరణలో కమిషనర్ సుమతి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశిరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రవిబాబు, శంకరయ్య, అశోక్‌రెడ్డి, డీఐలు, రాజేష్,సంతోష్ కుమార్ ,ఎస్సైలు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ

**ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హెపటైటిస్ వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి అని, సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, చికిత్స పొందడం ద్వారా దీనిని నియంత్రించవచ్చని తెలిపారు. ముఖ్యంగా హెపటైటిస్--బి వ్యాక్సిన్ తీసుకోవడం, పరిశుభ్రమైన ఆహారం మరియు తాగునీటిని వినియోగించడం, సురక్షిత రక్త మార్పిడి, సురక్షిత ఇంజెక్షన్ల వినియోగం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా హెపటైటిస్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు హెపటైటిస్ లక్షణాలపై అప్రమత్తంగా ఉండి, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సేవలను పొందాలని సూచించారు. హెపటైటిస్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రాకేష్, డాక్టర్ జ్యోతిబాయి, డాక్టర్ సమీనా, వైద్య అధికారి డాక్టర్ రేఖ, ఆరోగ్య సిబ్బంది పాల్గొని హెపటైటిస్ వ్యాధి నివారణ, లక్షణాలు, చికిత్స, టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి సమాచార కరపత్రాలను పంపిణీ చేసి ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ప్రతి ఓటరు సహకరించాలి

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ అన్నారు. హైదర్‌గూడలోని డోనాల్డ్ స్కూల్‌లో 238, 239, 240, 241 బూత్‌లకు సంబంధించి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేసి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఫారాలు అందని వారు ఓటర్ ఐడీ లేదా ఆధార్ కార్డుతో వస్తే, బూత్ లెవల్ అధికారుల వివరాలను కార్యకర్తలు యాప్ ద్వారా తెలుసుకుని సహాయం చేస్తారని చెప్పారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ఫారాలను త్వరగా పూర్తి చేసి అందించాలని, తద్వారా ఓటు హక్కు సురక్షితంగా ఉంటుందని వీరేందర్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ నారగూడెం మల్లారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ పొన్నమోని మల్లేష్ యాదవ్, సాబాద విజయ్ కుమార్, సాబాద స్వప్న, గౌరిగే రాజు, పొట్ట గాయత్రి అనిల్ కుమార్, కాకులారం కృష్ణ, సాయి యాదవ్ తదిత

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి చేయాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్

**బ్లాక్ స్పాట్లలో తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశాలు**





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 28: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, బ్లాక్ స్పాట్లలో తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, వాటికి గల కారణాలపై అధికారులతో చర్చించిన కలెక్టర్.. రోడ్లపై ఆక్రమణల తొలగింపు, గుంతలు, ఎత్తుపల్లాల మరమ్మతులు, అవసరమైన చోట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సైనేజీలు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేర్ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, అత్యవసర పరికరాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ఒక్క శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి విలువైన మానవ ప్రాణాలను కాపాడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, పంచాయతీరాజ్, రవాణా శాఖ అధికారులు, డీఎస్పీలు, ఆర్టీసీ, నేషనల్ హైవే అథారిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప కాలనీలో సీసీ రోడ్డు ధ్వంసంపై సీపీఎం ఆందోళన



గండిపేట(క్రైమ్ మిర్రర్): పుప్పాలగూడ నెమలి నగర్‌లోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సీసీ రోడ్డును ధ్వంసం చేసి ఆక్రమణకు పాల్పడుతున్నారని సీపీఎం పార్టీ గండిపేట మండల కమిటీ సభ్యుడు జి. నాగేష్ గౌడ్ ఆరోపించారు. కాలనీలో పేద ప్రజల కోసం ప్రభుత్వం నిర్మించిన గృహాల ప్రాంతంలో గతంలో సీపీఎం పోరాటాల ద్వారా వీధిలైట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించుకున్నామని తెలిపారు. అయితే గత కొన్ని రోజులుగా ఓ నిర్మాణ సంస్థ కాలనీకి చెందిన సీసీ రోడ్డును ధ్వంసం చేసి ఆక్రమణకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వెంటనే ఆర్డీఓ, ఎమ్మార్వో అధికారులు జోక్యం చేసుకుని ప్రభుత్వ భూమిని, కాలనీ ప్రజల రహదారిని రక్షించాలని డిమాండ్ చేశారు. రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎం. అశోక్, రఘు, ఈశ్వర్, లక్ష్మణ్, తౌఫిక్ తదితరులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# నాంపల్లిలో తెలంగాణ జలసిరిపై అవగాహన సదస్సు

**ఎల్ నీ నో ప్రభావం కరువు నివారణే దేయంగా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హరీశ్ కుమార్ వీబీ జీ రాంజీ**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** ఎల్నినో ప్రభావం కరువు నివారణే ధ్యేయంగా ముందస్తు చర్యలు చేపట్టాలని నల్లగొండ అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ హరీశ్ కుమార్ వీబీ జీ రాంజీ పిలుపునిచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ జలసిరి పై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు మరియు పంచాయతీ సిబ్బందికి 'తెలంగాణ జలసిరి' పథకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ హరీశ్ కుమార్ వి.బి.జి. రాంజీ హాజరై దిశానిర్దేశం చేశారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి తెలంగాణ జలసిరి ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు నివారణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఈ ఏడాది ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, కరువు మరియు తీవ్ర నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు వి.బి.జి. రాంజీ పథకం అనుసంధానంతో గ్రామీణ ప్రాంతాల్లో కింద పేర్కొన్న జల సంరక్షణ నిర్మాణాలను యుద్ధ పాతిపదికన వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటి ఇంకుడు గుంతలు ,గులక రాళ్లతో నిర్మాణం, అంచనా వ్యయం రూ.6,588, కమ్యూనిటీ ఇంకుడు గుంత, ప్రతి వార్డులో కొలతలతో నిర్మాణం, అంచనా వ్యయం రూ.15,809 బోర్‌వెల్ రీచార్జ్ కట్టడాలు: ఎండిపోయిన బోర్ల వద్ద నిర్మాణం అంచనా వ్యయం రూ. 43,580, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్, ప్రభుత్వ కార్యాలయాలపై నిర్మాణం అంచనా వ్యయం, రూ. 29,938, డ్రైన్ అండ్ సోక్ పిట్, నిర్మాణం అంచనా వ్యయం, రూ. 92,747 అని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఎంపీఓ మధు, ఏపీఓ గుంటక వెంకటేశం, ఏఈపీఆర్ జీవన్ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరులు, ఏపీఎం శోభారాణి, ఈసీ ఎం. లింగయ్యలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,సీసీలు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు వివోఏలు వివో ఏ లు. పాల్గొన్నారు..

# మాతృ, శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 28:** జిల్లాలో ప్రసవాల సమయంలో మాతృ, శిశు మరణాలు జరగకుండా అన్ని స్థాయిల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో మాతృ, శిశు మరణాల ఆడిట్, అలాగే పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం--1994 అమలుపై కలెక్టర్ సమీక్షించారు. ఇటీవల జిల్లాలో నమోదైన మాతృ, శిశు మరణాల ఘటనలను కేసుల వారీగా పరిశీలించి, కారణాలు, వైద్య సేవల్లో లోపాలు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించేలా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని సూచించారు. గైనకాలజిస్టులు, వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి గర్భిణి, నవజాత శిశువుకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ శశాంక్, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల వ్యాధులకు శస్త్రచికిత్స అవసరం లేదు

**అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీతో కోత లేకుండానే చికిత్స.. యశోదా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, దీర్ఘకాలిక దగ్గు, రక్తంతో దగ్గు, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వంటి సమస్యల నిర్ధారణ, చికిత్స కోసం గతంలో చాలాసార్లు పెద్ద శస్త్రచికిత్సలు అవసరమయ్యేవని, ఇప్పుడు ఆధునిక వైద్య సాంకేతికత అభివృద్ధితో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా శరీరాన్ని పెద్దగా కోయకుండా, అత్యల్ప గాట్లతోనే అనేక క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యులు, ఎం.డి(రెస్పిరేటరీ మెడిసిన్), డి.ఎం(పల్మనరీ, క్రిటికల్ కేర్ స్లీప్ మెడిసిన్) డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల ఇరుకుదనం, పునరావృతమయ్యే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ప్లూరల్ ఎఫ్యూషన్, ఎంపిసీమా వంటి క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు అత్యల్ప జోక్యంతో, తక్కువ నొప్పితో, వేగవంతమైన కోలుకునే విధంగా ఆధునిక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

**ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అంటే...**

ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అనేది శ్వాసకోశ వైద్యశాస్త్రంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ. ఇందులో ప్రత్యేక బ్రాంకోస్కోపీలు, అల్ట్రాసౌండ్ ఆధారిత సాంకేతికతలు, చిన్న రంధ్రాల ద్వారా చేసే చికిత్సా విధానాలను ఉపయోగించి ఊపిరితిత్తులు, శ్వాసనాళాలు, ఛాతీ లోపలి భాగంలోని అనేక క్లిష్టమైన వ్యాధులను నిర్ధారించి చికిత్స అందిస్తారు. సాంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఇవి అత్యల్ప జోక్యంతో పూర్తవుతాయి. ఫలితంగా రోగికి నొప్పి తక్కువగా ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ ప్రణయ్ సాయి తెలిపారు.

**అందుబాటులో ఉన్న అత్యాధునిక సేవలు :**



యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ (ఉఖ్భి) ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ, స్టేజింగ్, అడ్వాన్స్‌డ్ ఫ్లెక్సిబుల్, రిజిడ్ బ్రాంకోస్కోపీ, శ్వాసనాళాల్లో ఏర్పడిన కణితులు, అవరోధాల తొలగింపు, ఎయిర్వే స్టెంటింగ్, క్రయోథెరపీ, ఎలక్ట్రోకాటరీ ద్వారా శ్వాసనాళాల చికిత్స, ఊపిరితిత్తుల చుట్టూ పేరుకునే ద్రవం తొలగింపు (ప్లూరల్ ఇంటర్వెన్షన్స్), మెడికల్ థొరాకోస్కోపీ, ఎంపిసీమా రోగులకు బ్రాంకోస్కోపిక్ లంగ్ వాల్యూమ్ రిడక్షన్, ఇమేజ్ గైడెడ్ బయాప్సీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**రోగులకు కలిగే ప్రయోజనాలు:**

ఈ ఆధునిక చికిత్సా విధానాల ద్వారా రోగులకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం తగ్గుతుంది, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం, నొప్పి తక్కువ, సంక్లిష్టతలు తగ్గుతాయి, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గుతాయి, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు వంటి సమస్యలకు తక్షణ ఉపశమనం కలుగుతుంది. పెద్ద శస్త్రచికిత్స చేయించుకోలేని వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలున్న రోగులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు.

**విప్లవాత్మక మార్పులకు నాంది.**

'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ శ్వాసకోశ వైద్యంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. గతంలో పెద్ద శస్త్రచికిత్స అవసరమైన అనేక ఊపిరితిత్తుల వ్యాధులను ఇప్పుడు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలతో సురక్షితంగా నిర్ధారించి చికిత్స చేయగలుగుతున్నామన్నారు. ముఖ్యంగా ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, అడ్వాన్స్‌డ్ బ్రాంకోస్కోపీ, మెడికల్ థొరాకోస్కోపీ, ఎయిర్వే ఇంటర్వెన్షన్స్, ఇమేజ్ గైడెడ్ విధానాల ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, రోగికి తక్కువ నొప్పితో, తక్కువ రోజుల్లో కోలుకునేలా సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులను కూడా సకాలంలో గుర్తించి విజయవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు.

**ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా చికిత్స :** ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా క్రింది సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందించవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్, దీర్ఘకాలిక దగ్గు, శ్వాసనాళాల అవరోధం, పదేపదే వచ్చే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం, ఛాతీలో లింఫ్ గ్రంథుల వాపు, తీవ్రమైన ఎంపిసీమా, ఇతర క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు చికిత్స అందుతుందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు, పదేపదే ఛాతీ ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల్లో అనుమానాస్పద మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే అనేక ప్రాణాంతక వ్యాధులను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక బ్రాంకోస్కోపీ సూట్లు, ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, మెడికల్ థొరాకోస్కోపీ, ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ నిపుణులతో క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, శాస్త్రీయ చికిత్సా విధానాలు, బహుళ విభాగాల నిపుణుల సమన్వయంతో రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం యశోదా ఆసుపత్రుల లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై రాజకీయ పార్టీలతో తహశీల్దార్ సమావేశం

గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎ.ఇ.ఆర్.ఓ, తహశీల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో లక్ష్మీగూడ, మైలార్‌దేవ్ పల్లి, కాటేదాన్, గగన్‌పహాడ్, శాస్త్రిపురం, బుద్వేలు ప్రాంతాలకు సంబంధించిన ఓటరు జాబితా సవరణపై చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 86 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,07,441 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటివరకు 53,264 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇంకా 47,714 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులకు అందజేయాలని తహశీల్దార్ కోరారు. అలాగే పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ అంశంపై కూడా సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఇంకా సమర్పించని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు విజ్ఞప్తి



చేశారు. ఎస్ వెంకటేష్, నత్తి ధనంజయ, శీలం తిరుపతిరెడ్డి, సంతోష్ గౌడ్, కొంపల్లి జగదీష్ నేత, అక్కెం రఘు యాదవ్, మైసిరెడ్డి, గోద పాండు యాదవ్, మధుసూదన్ రెడ్డి, బొల్ల వెంకటేష్ నేత, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# దేశ హితాన్ని గుడ్డిగా వ్యతిరేకరించడం కాంగ్రెస్ నైజం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి**



**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్):** గొల్లపెల్లి: ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీకేజీ వల్ల లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని కాక్రోచ్ జనత్ పార్టీ చేసిన ఆందోళనను ఐజాక్ చేసి అది తమ విజయం గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పేపర్ లీకేజీ చట్టాన్ని కఠిన తరం చేసి శిక్షలు పడేలా చేయడం కోసం చట్టానికి సవరణలు చేసి పబ్లిక్ పరీక్ష అక్రమాల నిరోధక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే కాంగ్రెస్ ఇండి కూటమిమిత్ర పక్షాల పార్లమెంటు సభ్యులు గుడ్డిగా వ్యతిరేకించడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. భవిష్యత్తులో పేపర్ లీకేజీకి పాల్పడాలంటేనే లాగులు తడిసే విధంగా చట్టాలు రూపొందించాలని మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక చట్టం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఎంతవరకు సమంజసమని పేపర్ లీకేజీని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందా అని ప్రశ్నించారు. గతంలో బిజెపి ప్రభుత్వం దేశహితం కోసం 370 ఆర్టికల్ రద్దు,ట్రిపుల్ తలాక్,జిఎస్టి లాంటి బిల్లులు ప్రవేశపెట్టినప్పుడు కూడా గుడ్డిగా వ్యతిరేకించాయని ప్రతిపక్షాలు అంటే ప్రభుత్వాలు ప్రవేశపెట్టి బిల్లులను గుడ్డిగా వ్యతిరేకించడానికి కాదని ప్రభుత్వాలు ప్రజల హితం కోసం ప్రవేశపెట్టే బిల్లులలో ఏమైనా లోపాలు ఉంటే సరిచేయడానికి సూచనలు చేయాలి తప్ప తాము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి వ్యతిరేకించడం మా హక్కు అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని అన్నారు. జంతర్ మంతర్ లో జరిగిన విద్యార్థులపై దాడి దేశంలో ఎప్పుడు జరగలేదని మొసలి కన్నీరు కారుస్తున్న రాహుల్ గాంధీ 2009 డిసెంబర్ 9వ తేదీన సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ఆంధ్ర కాంగ్రెస్ పార్టీ పెత్తందారుల ఒత్తిడికి తలొగ్గి డిసెంబర్ 23 2009 రోజున తెలంగాణ ఏర్పాటు ప్రకటనను వెనక్కి తీసుకోవడం వల్ల తెలంగాణలోని వేలాదిమంది విద్యార్థులు, యువకులు మరణించడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీకి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి కన్నం అంజయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మండల నాయకులు కట్ట క్రాంతి,తిప్పర్తి సత్యచారి, కోట తిరుపతి, గుంటుకుల జగదీష్,మతులపురం సత్యం, ఈర్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు



# పోచమ్మ ఆలయ రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**శంషాబాద్ బీఆర్ఎస్ డిమాండ్**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని పోచమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అధికారులను కోరారు. ఈ నెల 9న జోనల్ కమిషనర్ చంద్ర కలను కలిసి రహదారి మరమ్మతులపై వినతిపత్రం అందజేయగా, పనులు అత్యవసరంగా చేపడతామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు మరోసారి అధికారులను సంప్రదించారు. అనంతరం సంబంధిత అధికారి కిష్టప్పను కలిసి సమస్యను వివరించగా, ఒకటి రెండు రోజుల్లో గ్రావెల్‌తో రహదారిని చదును చేస్తామని తెలిపారు. అయితే తాత్కాలికంగా గ్రావెల్ వేయడం కాకుండా, ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగేలా వెట్ మిక్స్‌తో రహదారిని లెవెలింగ్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరగా, అధికారులు సానుకూలంగా స్పందించి సంబంధిత సిబ్బందికి వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారి మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

# మునుగోడులో చినుకు పడితే 'చీకటే'...ప్రజల ఆగ్రహం!

ఏ అధికారి నిర్లక్ష్యం..పట్టించుకోరా,,?

విద్యుత్ శాఖ అధికారులపై ప్రజల మండిపాటు

సోషల్ మీడియాలో కరెంట్ కట్ హాల్ చల్

సమస్యను పరిష్కరించాలంటు వేడుకోలు

అవస్థలు పడుతున్న పట్టించుకొని విద్యుత్ అధికారులు

అందుబాటులో సరిగా వుంటలేరనీ ఆగ్రహం




**మునుగోడు (క్రైమ్ మిర్రర్):** మునుగోడులో విద్యుత్ సరఫరా వ్యవస్థ తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో తీవ్రమైన ఎండలు ఉన్నా... వర్షాకాలంలో చిన్న చినుకు పడినా విద్యుత్ నిలిచిపోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. గత 15 రోజులుగా ఈ ప్రాంతంలో నిరంతరం విద్యుత్ కోతలు విధించడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సోషల్ మీడియాలో నిరసన వెల్లువ**

అధికారుల నిర్లక్ష్యంపై సహనం నశించిన స్థానికులు, యువత సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. "చినుకు పడితే చాలు... కరెంట్ కట్!" అంటూ మీమ్స్, పోస్టులతో విద్యుత్ శాఖ అధికారుల తీరును ఎండగడుతున్నారు. రాత్రివేళల్లో గంటల తరబడి విద్యుత్ ఉండకపోవడంతో పిల్లలు, వయోవృద్ధులు, రోగులు నిద్రలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎవరి నిర్లక్ష్యం... పట్టించుకోరా..?**

సాధారణంగా ఈదురుగాలులు, వర్షాలు వచ్చినప్పుడు భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ నిలిపివేయడం సాధారణమే అయినా, ఇక్కడ చిన్నగా చినుకులు పడగానే గంటల తరబడి సరఫరా నిలిపివేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

**సమస్యను పరిష్కరించాలి: గ్రామ ప్రజలు**

"ఎండలు కొట్టినా, వర్షం పడినా మాకు తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, మునుగోడులో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతర విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలి."గ్రామ ప్రజలు అని కోరుతున్నారు.

# ముగ్గురు మైనర్ బాలికలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

## సాంకేతిక ఆధారాలతో వారి కదలికలను గుర్తించి కేసును చేదించిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఇంటి నుంచి అదృశ్యమైన ముగ్గురు మైనర్ బాలికల ఆచూకీ కనుగోని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ లో డీసీపీ శ్రీనివాస్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... ముగ్గురు మైనర్ బాలికలు ఇళ్లను విడిచి వెళ్లిపోవడంతో బాధితులు ఈ నెల 25వ తేదీన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇంట్లో చిన్న చిన్న విషయాలకు తరచూ మందలించడంతో మనస్తాపానికి గురైన ముగ్గురు మైనర్ బాలికలు ఇళ్లను విడిచి ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సీసీటీవీ ఫుటేజీ పరిశీలించి చూడగా ఈ నెల 24వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో కాటేదాన్ నుంచి ఒక ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు. రాజేంద్రనగర్ డీసీపీ పర్యవేక్షణలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బాలికల ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు చేపట్టారు. రైల్వే పోలీసులతో సమన్వయం చేసుకుంటూ కాటేదాన్, బుద్వేల్, సికింద్రాబాద్ ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను నిశితంగా పరిశీలించి వారి ప్రయాణ మార్గాన్ని గుర్తించారు. దర్యాప్తులో బాలికల్లో ఒకరు రహస్యంగా తీసుకెళ్లిన మొబైల్ ఫోన్‌తో తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ఉపయోగిస్తున్నట్లు గురితచారు. ఆ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఆధారంగా అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను గుర్తించి, సాంకేతిక విశ్లేషణ ద్వారా మొబైల్ లోకేషన్‌ను ట్రాక్ చేశారు. సాంకేతిక ఆధారాల సహాయంతో బాలికలు దక్షిణ్ ఎక్స్?ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్నట్లు నిర్ధారించిన పోలీసులు వారు ప్రయాణిస్తున్న బోగి, సీటు నంబర్లను కూడా గుర్తించారు. ఈ సమాచారాన్ని వెంటనే రైల్వే పోలీసులకు అందించడంతో మధ్యప్రదేశ్‌లోని బీనా రైల్వే స్టేషన్ వద్ద రైలును తనిఖీ చేసి ముగ్గురు బాలికలను సురక్షితంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి అవసరమైన చట్టపరమైన ప్రక్రియలు, కౌన్సిలింగ్ పూర్తి చేసిన తర్వాత తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలని, వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని, చిన్న చిన్న విషయాలకు తీవ్రంగా మందలించడం కంటే సమస్యలను ఓర్పుతో పరిష్కరించాలని తల్లిదండ్రులకు డీసీపీ సూచించారు. అలాగే పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై తగిన పర్యవేక్షణతో పాటు, ఏదైనా సమస్య ఎదురైతే ఇంటి నుంచి వెళ్లిపోవడం కాకుండా కుటుంబ సభ్యులు లేదా విశ్వసనీయ వ్యక్తుల సహాయం తీసుకునేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏసీపీ సుధాకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మక్బూద్ అలీ, ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి తదితరులున్నారు.



# ఓటర్ల డిజిటలైజేషన్‌కు బీఆర్ఎస్ సహాయ శిబిరం

## రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కు వినియోగానికి ప్రజలు సహకరించాలని పిలుపు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలంటే ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బీఆర్ఎస్ స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పుప్పాలగూడ దుర్గా నగర్‌లో నిర్వహించిన ఓటర్ జాబితా సవరణ సహాయ శిబిరంలో మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లకు చెందిన ప్రజలకు బూత్ లెవల్ అధికారి వివరాలు, ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ, అలాగే 2002 నాటి తమ లేదా కుటుంబ సభ్యుల ఓటరు వివరాల మ్యాపింగ్‌కు సంబంధించిన సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సుమ నలిని, సుమన్, దేవిప్రియ, షేక్ ఆరీఫ్ తదితరులు పాల్గొని, ప్రజలు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా తమ వివరాలను నమోదు చేసి డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

# నార్సింగి సర్కిల్‌లో ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని 81 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 1,03,615 మంది ఓటర్లలో ఇప్పటివరకు 51,358 మంది (50.14 శాతం) ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇంకా మిగిలిన 52,257 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడానికి జూలై 18, 19 తేదీలతో పాటు ఆగస్టు 3 వరకు బిఎల్ఓలకు అన్ని రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ వారీగా డిజిటలైజేషన్ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అలాగే మణికొండ, పుప్పలగూడ, నెక్నాంపూర్, కొకాపేట్, నార్సింగి, మంచిరేవుల తదితర ప్రాంతాల్లో బిఎల్ఓలు, ఎన్నికల అధికారులు అందుబాటులో ఉండి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, సందేహాల నివృత్తి చేపడతారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు పొందిన ఓటర్లు వాటిని పూర్తిగా నింపి సంబంధిత బిఎల్ఓలకు వెంటనే అందజేయాలని, చివరి తేదీ వరకు వేచి ఉండకుండా డిజిటలైజేషన్ ప్రక్రియకు సహకరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కూరగాయల మార్కెట్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్ రద్దీ, పార్కింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్‌తో పాటు మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను సానుకూలంగా స్వీకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే రైతులు, వ్యాపారులు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సీఐకి సూచించారు. సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సతీష్ రెడ్డి, సతీష్, సంజీవ్, దేవేందర్, బన్నీ, లింగం తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రఘునందన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లిః** శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాపిరెడ్డి కుటుంబానికి చెందిన రఘునందన్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ, యువతను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రశాంత్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా, పాల్గొన్న నాయకులు ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పర్వేద సేవాదళ్ అధ్యక్షుడు జగదీష్, పర్వేద గ్రామ 1వ వార్డు సభ్యుడు రవీందర్ తదితరులు పాల్గొని ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాజేంద్రనగర్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమావేశం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 51-రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు ఎంఆర్వో రాములు తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలం తిరుపతి రెడ్డి హాజరై, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ, ఓటర్ల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియ తదితర అంశాలపై ఎన్నికల అధికారులతో చర్చించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా అధికారులను కోరినట్లు శీలం తిరుపతి రెడ్డి తెలిపారు.

# నార్సింగి మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , ఓటర్ల నమోదు ప్రక్రియపై వినతిపత్రం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మరియు ఓటర్ల నమోదు ప్రక్రియపై బీఆర్ఎస్ నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ ప్రతినిధి బృందం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న క్షేత్రస్థాయి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న నాయకులు, ఇప్పటివరకు సుమారు 50 శాతం మేర మాత్రమే డిజిటలైజేషన్ పూర్తైందని, ఇంకా అనేక మంది అర్హులైన ఓటర్ల నమోదు పెండింగ్‌లో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, మైనారిటీ ప్రజల సౌకర్యార్థం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని ఉర్దూ భాషలో కూడా అందుబాటులో ఉంచాలని, మున్సిపల్ పరిధిలో అధిక సంఖ్యలో ఉన్న అద్దెదారుల ఓటర్ల నమోదు ప్రక్రియను స్పష్టంగా అమలు చేయాలని, అలాగే తప్పుడు ఓట్ల నమోదును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, నాయకులు పెద్దపులి కిషన్, గణేష్ ముదిరాజ్, నరసింహ, మల్లేష్, గణేష్ రెడ్డి, చిరంజీవి, మహిపాల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా దుశ్చర్యలను వ్యతిరేకిద్దాం.. క్యూబాకు సంఘీభావంగా నిలబడుదాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28(క్రైమ్ మిర్రర్):** అమెరికా సామ్రాజ్యవాద దుశ్చర్యలను ఎండగట్టాలని, ఆర్థిక ఆంక్షలతో అల్లకల్లోలం సృష్టిస్తున్న క్యూబా దేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ అండగా నిలబడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు.?మంగళవారం రోజున ఆలేరులోని స్థానిక టిఎన్జీవోస్ భవనంలో 'ఆలేరు అధ్యయన వేదిక' ఆధ్వర్యంలో మొరిగాడి రమేష్ అధ్యక్షతన "అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిద్దాం - క్యూబాకు అండగా నిలబడుదాం" అనే అంశంపై ముఖ్యమైన సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా క్యూబాపై అమెరికా విధిస్తున్న అక్రమ ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు ఆ దేశ పురోగతిని దెబ్బతీస్తున్నాయని, అమెరికా తన అహంకార విధానాలతో చిన్న దేశాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.?ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మగౌరవంతో, సోషలిస్ట్ ఆదర్శాలతో నిలబడిన క్యూబా పోరాటం ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. ఈ సెమినార్ లో పాల్గొన్న సి పి ఐ (యం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ , సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు చెక్క వెంకటేష్, సి పి యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం , రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లెపు ఆడివయ్య మాట్లాడుతూ ?అమెరికా చేస్తున్న ఆధిపత్య రాజకీయాలను ప్రతి ఒక్కరూ నిరసించాలని, క్యూబా ప్రజలకు మన ప్రతిఘటన ద్వారా సంపూర్ణ మద్దతు తెలపాలని క్యూబాకు సంఘీభావంగా నిధి సేకరించి అండగా నిలబడాలని వారు కోరారు. ?ఈ సెమినార్ లో సి పి యం సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పౌల్,పాల్గొన్నారు. మండల నాయకులు సుధగాని సత్య రాజయ్య,బొమ్మకంటి లక్ష్మి నారాయణ,నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,సంగీ రాజు,మిట్ట శంకరయ్య,చౌడబోయిన యాదగిరి,మద్దేబొయిన ఉప్పలయ్య,సిఐటియు నాయకులు బైరపాక అశోక్,బలవంతుల శ్రీకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం పుట్టల రత్నం,కటుకం సుదర్శన్,చిలుకు యాదగిరి,అంగిడి, నగేష్,పొన్నగాని లక్ష్మి నారాయణ,

# డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ భద్రతపై సివిల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రతిపాదన

### రాజ్యాంగబద్ధ ప్రజా చొరవకు పిలుపునిచ్చిన డాక్టర్ విజయార్య క్షత్రియ శాతవాహన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు కల్పించిన భద్రతా ఏర్పాట్లు, బుల్లెట్‌ప్రూఫ్ వాహనం ఉపసంహరణపై ఆందోళన వ్యక్తం చేస్తూ డాక్టర్ ఆర్.ఎస్.పీ సివిల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పేరుతో రాజ్యాంగబద్ధ ప్రజా చొరవను ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, బీఎస్పీ చేవెళ్ల లోక్‌సభ మాజీ అభ్యర్థి డాక్టర్ విజయార్య క్షత్రియ శాతవాహన ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ఉన్న భద్రతా ముప్పుకు సంబంధించిన అంశాలను సంబంధిత రాజ్యాంగబద్ధ సంస్థలు నిష్పాక్షికంగా, వాస్తవాధారాలతో పరిశీలించి, చట్టపరమైన నిబంధనలు మరియు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా చొరవలో భాగంగా కోటి సంతకాల సేకరణ, పౌరులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, పౌర సమాజ సంస్థల అభిప్రాయాలను వీడియోల రూపంలో సేకరించడం, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, సంబంధిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరియు న్యాయాధికారులకు వినతిపత్రాలు సమర్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే భద్రతా అంశంపై సమగ్ర అధ్యయనం కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, వాస్తవాలు, ఆధారాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలన్నీ రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన, అహింసాయుత ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే కొనసాగుతాయని పేర్కొన్నారు. డాక్టర్ ఆర్.ఎస్.పీ ఒంటరివారు కాదు.. ఆయన భద్రత కోసం ప్రజల రాజ్యాంగబద్ధమైన గొంతుక ఒక్కటై నిలుస్తుంది అనే నినాదంతో ఈ చొరవను ముందుకు తీసుకెళ్తామని డాక్టర్ విజయార్య క్షత్రియ శాతవాహన తెలిపారు.

# కొత్త ఓటర్లు దరఖాస్తులను పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలి

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అత్తాపూర్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ పాల్గొని పర్యటించారు. ఈ సందర్భంగా వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు పత్రాలు తీసుకున్న వారు వాటిని పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో)లకు త్వరగా అందజేయాలని సూచించారు. ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమరయ్య, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ విజయ్ కుమార్, జయానంద రెడ్డి, కాకులారం కృష్ణ, జి. రాజు, శివరాజ్ గౌడ్, మేడం రాము, ప్రవీణ్ చంద్, అనిల్, గాయత్రి, రవీందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కస్టమర్లను దూషిస్తూ సోషల్ మీడియాలో పరువు నష్టం

### కేటరింగ్ వ్యాపారి అరెస్ట్




గండిపేట(క్రైమ్ మిర్రర్): కస్టమర్లను అసభ్య పదజాలంతో దూషించడం, సోషల్ మీడియాలో పరువు నష్టం కలిగించే పోస్టులు చేయడం, కుల దూషణలకు పాల్పడిన ఆరోపణలపై శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు ఓ కేటరింగ్ వ్యాపారిని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ముదిరాజ్ వన్నురు స్వామి (34) 2022 నుంచి జస్ట్ డయల్ ద్వారా కేటరింగ్ బాయ్స్‌ను సరఫరా చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కస్టమర్లను ఫోన్‌లో అసభ్యంగా దూషించడంతో పాటు, వారిపై సోషల్ మీడియాలో అవమానకర పోస్టులు చేయడంతో పలువురు బాధితులు వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఆర్జీఐఏ పోలీసులు జూలై 27న నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితుడిపై హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, నార్సింగి, కుషాయిగూడ, మార్కెట్, సైబర్ క్రైమ్, కూకట్‌పల్లి తదితర పోలీస్ స్టేషన్లలో మొత్తం 20కు పైగా కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు ఆర్జీఐఏ డివిజన్ ఏసీపీ వి. శ్రీకాంత్ గౌడ్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ సంజీవులు నేతృత్వంలోని ప్రత్యేక బృందం చేపట్టింది. కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఖానాపూర్ పోచమ్మ ఆలయంలో భారీ చోరీ

### హుండీ నగదు, బంగారు-వెండి ఆభరణాలతో పరార్

### డీవీఆర్‌ను సైతం ఎత్తుకెళ్లిన దుండగులు





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. పక్కా ప్రణాళికతో ఆలయంలోకి ప్రవేశించిన నిందితులు ముందుగా హుండీని పగులగొట్టి అందులోని నగదును అపహరించారు. అనంతరం అమ్మవారికి అలంకరించిన విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు ఆలయంలో ఉన్న ఇతర విలువైన వస్తువులను కూడా ఎత్తుకెళ్లినట్లు సమాచారం. చోరీ ఆనవాళ్లు బయటపడకుండా ఉండేందుకు ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల డీవీఆర్‌ను సైతం వెంట తీసుకెళ్లడం ఈ ఘటనలో దుండగుల ముందస్తు ప్రణాళికను సూచిస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో సుమారు రూ.20 లక్షలకు పైగా విలువైన బంగారు, వెండి ఆభరణాలు, భక్తులు సమర్పించిన హుండీ నగదు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. ఆలయ నిర్మాణం, సీసీటీవీ డీవీఆర్ ఉన్న ప్రదేశంపై పూర్తి అవగాహనతోనే దొంగలు వ్యవహరించినట్లు కనిపిస్తోందని, స్థానికులు లేదా ఆలయ పరిసరాలపై అవగాహన ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండొచ్చని గ్రామ ఆలయ కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే నార్సింగి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి పరిశీలించారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను త్వరగా గుర్తించి, చోరీకి గురైన ఆస్తిని స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, భక్తులు పోలీసులను కోరుతున్నారు.

# తహశీల్దార్ కు వినతి




మునుగోడు క్రైమ్ మిర్రర్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మునుగోడు గ్రామ పంచాయతీ లోని 169 బూత్ లో కలిసి ఉన్న 54 ఓట్లను గుండ్లోరిగూడెం 172 బూత్ కు మార్చాలని కోరుతూ మంగళవారం బి ఎల్ ఓ రజినీ తో కలిసి, కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు తహశీల్దార్ నేలపట్ల నరేష్ కు వినతి పత్రం అందజేశారు..



# పాలకీడు మండలంలో సర్ ప్రక్రియపై సమీక్ష

### సర్ ప్రక్రియలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

### భాజపా పాలకీడు మండల అధ్యక్షులు రమావత్ నరీ నాయక్

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** 'సర్' ప్రక్రియలో భాగంగా ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా బీజేపీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని భాజపా పాలకీడు మండల అధ్యక్షులు రమావత్ నరీ నాయక్ సూచించారు. భారతీయ జనతా పార్టీ పాలకవీడు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలో 44,45 వివిధ బూత్ బీఎల్వో గుండ్ర కళమ్మ, గురువయ్య, లను కలిసి సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఓటరు ధ్రువీకరణ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ , కొత్త ఓటర్ల నమోదు, తొలగింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకోవడంతో పాటు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, ప్రతి అర్హులైన ఓటరికి అవకాశం కల్పించేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని బీఎల్ఓ లకు సూచించడం జరిగింది. అలాగే కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు మరియు సౌకర్యాలు సరిగా లేక ఓటర్లకు దూరంగా ఉన్న దగ్గర పోలింగ్ స్టేషన్ల మార్పుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కౌన్సిల్ మెంబర్ , సర్ పాలక వీడు మండల కన్వీనర్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, మండలం బిజెపి ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు, మండల సీనియర్ నాయకులు పుట్లూరు వెంకటరెడ్డి బూత్ బి.ఎల్.ఓ లు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గా సీమల రమేష్ కురుమ



కేశంపేట,( క్రైమ్ మిర్రర్):తెలంగాణ రాష్ట్ర సేన షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జిగా సీమల రమేష్ కురుమ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం షాద్ నగర్ తో పాటు కేశంపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన తనకు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలను అప్పజెప్పినందుకు టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలిపారు. యువత భవిష్యత్తు కోసం విద్య,వైద్యం ఉచితంగా అందించాలని సంకల్పంతో కవిత ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పజెప్పినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్, ప్రవీణ,అర్చన, లక్ష్మి,వెంకటేష్,విజయ్,కుమార్,సతీష్,నాగేంద్ర,అజయ్,సాయి హర్ష,కార్తీక్,మంజునాథ్ పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.